వాషింగ్టన్ తెలుగు సమితి

Washington Telugu Samithi

# తెలుగు వాణి

## శ్రీ క్రోధి నామ సంవత్సర

## ఉగాది

### సంచిక - 2024



MSR Communities
CRAFTING HOMES, BUILDING DREAMS

CRAFTING HOMES AND BUILDING DREAMS

MSR is an international builder with 10 years in the business of building hundreds of luxury properties in the United States and abroad. Our commitment revolves around utilizing premium materials and delivering high-end finishes to exceed our customer's expectations.

Ranked by Inc. Magazine
#1 Fastest Growing Construction Company in the Pacific Region.

50% of Profit Goes To Non Profit.



- Town Homes
- Single Family
- Mixed-Use Communities

MSR'S EXPERTISE

CUSTOMIZATION

Your dream home should reflect you, everywhere you look. Affordably create your dream home that resonates with your unique vision.

VASTU AT THE FOREFRONT

A pivotal aspect of our floor plan design is its adherence to Vastu principles. we prioritize the well-being, prosperity, and happiness of our homebuyers.

GROUP HOUSING

We are happy to work with your families and friend groups to help you design your dream home AND your dream community.

LUXURY IS OUR NORM

Luxury finishes are even in our base products from 3cm Quartz Countertops to high-end stainless steel appliances, and more.

MSR Communities
CRAFTING HOMES, BUILDING DREAMS
18323 Bothell Everett Highway, Suite 310 Bothell, WA 98012.
425 300 2677
info@msrcommunities.com
www.msrcommunities.com



# ప్రార్థన



## వినాయక ప్రార్థన

శుక్లాంబరధరం విష్ణుం శశివర్ణం చతుర్భుజం
ప్రసన్న వదనం ధ్యాయేత్ సర్వ విఘ్నోపశాంతయే
అగజానన పద్మార్కం గజానన మహర్నిశం
అనేక దం తం భక్తానాం ఏకదంత ముపాస్మహే

## భావం

శ్వేత వస్త్ర ధారి, సర్వ వ్యాప్త చంద్రకాంతితో
శోభిల్లువాడు, నాలుగు భుజములు గలవాడు
ప్రశాంత వదనంతో రంజిల్లువాడు అగు గణపతిదేవుని
సర్వవిఘ్నములను తొలగుటకై ధ్యానించుచున్నాను

# MEGAROYAL SPONSOR






వాషింగ్టన్ తెలుగు సమితి వారి తెలుగువాణి సంచిక 2024

MEGAROYAL SPONSOR



# తెలుగు బంధువులందరికీ సాదర నమస్కారం

ఉగస్య ఆది అనేదే ఉగాది. "ఉగ" అనగా నక్షత్ర గమనం - జన్మ - ఆయుష్షు అని అర్థాలు. వీటికి 'ఆది' అనగా మొదలు 'ఉగాది'. అనగా ప్రపంచం జన్మ ఆయుష్షులకు మొదటిరోజు కనుక ఉగాది అయింది.భారతీయ సంప్రదాయం ప్రకారం చైత్ర శుక్ల పాడ్యమి నాడే అనగా ఉగాది రోజున సృష్టి జరిగిందని పురాణైతికంగా చెప్పబడింది. చైత్ర శుద్ధ పాడ్యమి రోజున బ్రహ్మ సృష్టిని నిర్మించడం ప్రారంభించారని నమ్ముతారు. మత్స్యావతారము ధరించిన విష్ణువు సోమకుని సంహరించి వేదాలను బ్రహ్మకప్పగించిన సందర్భంగా 'ఉగాది' ఆచరణలోకి వచ్చెనని పురాణప్రతీతి.

ముందుగా మీ అందరికి క్రోధి నామ సంవత్సర ఉగాది శుభాకాంక్షలు! ఈ నూతన సంవత్సరం లో మన అందరికి ఆయురారోగ్యాలు, సకల సంపదలు కలగాలని ఆ భగవంతుడిని హృదయ పూర్వకంగా కోరుకొంటున్నాను. తీపి, పులుపు, ఉప్పు, కారం, చేదు మరియు వగరు రుచుల సమ్మేళితమై మన అందరి కి ఈ సంవత్సరం ఆహ్లాదభరితం గా సాగాలని ఆకాంక్షిస్తున్నాను. ఈ 2024 సంవత్సరానికి గాను వాషింగ్టన్ తెలుగు సమితికి నూతన అధ్యక్షురలిగా సంస్థకు సేవ చేసే గౌరవం నాకు మీ అందరు ఇచ్చినందుకు హృదయపూర్వక ధన్యవాదాలు. దాదాపు రెండు దశాబ్దాలుగా వాట్స్ సంఘం అమెరికాలోని వాషింగ్టన్ రాష్ట్రం లో ఉన్న మన తెలుగు వారికి సాంస్కృతిక, సాహిత్య, విద్యా, సామాజిక, కార్యక్రమాలను అందిస్తూ మన తెలుగు దన్నాన్ని భావి తరాలకు పరిచయం చేస్తూనె ఉంది. గత అధ్యక్షుల నాయకత్వంలో ఇంతింతై వటుదింతై అన్నట్టుగా అమెరికాలోని ఉత్తమ తెలుగు సంఘాలలో ఒకటిగా  విరాజిల్లుతుంది. ఇంత పేరున్న సంస్థకు 2024 లో ఓక మహిళా నాయకురాలిగ  నాయకత్వం వహించడం నా పూర్వ జన్మ సుకృతంగా భావిస్తున్నాను.

తెలుగు భాష సంప్రదాయాలను భావితరాలకు అందించే ప్రయాణం లో భాగముగా, మన పండగలని వేడుకగా జరుపుకోవటం, వన భోజనాలు (కాంపింగ్) వంటి కార్యక్రమాలను ఘనంగా నిర్వర్తించటం మన సంస్థ ఆనవాయితీగ వస్తుంది. ఈ సాంప్రదాయంలో భాగంగ ప్రతి సంవత్సరము తెలుగు వాణి పుస్తకము ప్రచురించటము కూడ జరుగుతుంది. ఈ కార్యక్రమాలన్నీ జయప్రదమై ఘన విజయాలుగ మారుతున్నాయంటే ఎందరో కార్యకర్తల నిస్వార్థ సేవ అందుకు కారణము. సంస్థ లో శాశ్వత మరియు సంవత్సరిక సభ్యత్వాలు ఏటేటా గణనీయంగాపెరుగుతుందటమే అందుకు నిదర్శనము. సియాటిల్ నగర పరిసర ప్రాంతాలలో నివసించే తెలుగు వాళ్ల కళలను ప్రదర్శించే వేదికగా వాట్స్ సంస్థను ఎన్నుకోవటం మనకు ఎంతో గర్వ కారణం.

మాత్రుదేవోభవ! పిత్రుదేవోభవ! ఆఅచర్యదేవోభవ! అనే వాక్యాలతో మంచి నడవడిని తెలుగు పిల్లలకు నేర్పాలని నడుము కట్టారు మన తెలుగు బడి కార్యకర్తలు, వారి నిర్విరామ కృషికి నా శతకోటి వందనాలు. అలాగే అతిథి దేవోభవ!..సియటిల్ కు విచ్చెసి, మన వారందరిని అలరిస్తున్న ఎందరో తెలుగు ప్రముఖులను, భాషాకొవిదులను మరియు నిశ్నాతులను ఏటేట మనందరి తరపున సత్కరిస్తున్న సంస్థలకు, సంచాలక మందలి సభ్యులకు నా హృదయ పూర్వక ధన్యవాదాలు.





నేను తెలుగు బడి ఉపాధ్యానిగా, సాంస్కృతిక కార్యకర్తగా, స్వయం సేవికగ గత పదిహేను సంవత్సరాలు గా వషింగ్టన్ తెలుగు సమితి ద్వార మీ అందరికి సేవలు చేస్తూనె ఉన్నాను. 2024 లో ఈ సమితి అధ్యక్షురాలిగ వాషింగ్టన్ తెలుగు ప్రజల అభ్యున్నతి, శ్రేయస్సు కోసం మరెన్నో వినూత్నమైన అభివృద్ధి, సేవా కార్యక్రమాలు చేపట్టడానికి నాతోపాటు ఔత్సాహిక కర్యవర్గం సంసిద్ధం గా ఉంది. నాతోపాటు మా కర్యవర్గం లో ఇద్దరు మహిళలకి స్థానం కలిపించి, వారి క్రియాశీలతతో 2024 లో మా కార్యక్రమాలను మరింత ఆహ్లాదముగా తీర్చుటకు కృషి చేస్తున్నాము.

గడచిన రెండు సంవత్సరములలో మేము గుర్తిస్తున్న అతి పెద్ద విషయం  - మన తెలుగు వారి సంఖ్య గణనీయముగా వృద్ధిచెందడం. ఇది ఎంతో ఆనదించదగిన విషయము. అందుకు తగిన రీతిలో మన సంస్థను తీర్చిదిద్దడమె మా ప్రధాన లక్ష్యం. ఇందుకు ఉదాహరణగా ఈ సంవత్సరం వాట్స్ సంక్రాంతి మరియు గణతంత్ర దినోత్సవాన్ని జరుపుకుంది. ఈ కార్యక్రమము వీక్షించటానికి సుమారు 1000+ మంది సభ్యులు హాజరయ్యారు.  ప్రేక్షకులు మరియు అభిమానులు కలిసి ఈ కార్యక్రమాన్ని అనూహ్యమయిన విజయ తీరాలకు చేర్చారు. ఇంత మన్దికి సరిపడ ఏర్పాట్లు చేయటానికి మరియు ఈ కార్యక్రమాన్ని ఇంత గొప్పగా విజయవంతం చేయడంలో సహకరించిన మా కార్యకర్తలకు, మరియు మా వాలంటీర్లకు మేము కృతజ్ఞతలు తెలియజేస్తున్నాము. మన తెలుగు సమితి ఇలా మరెన్నో పండుగలతో సహ మరిన్ని కార్యక్రమాలు మీ ముందుకు తీసుకొని వచ్చి వాతిని విజయవంథం చేయటనికి ఎంథో మంది నిర్విరామముగా కృషి సల్పుతున్న స్వచ్ఛంద సేవక (వాలంతీర్లకు) దేవుళ్ళకు మా సమితి కార్యవర్గము తరపున నా హృదయపూర్వక కృతజ్ఞతా నమస్సుమాంజలులు!

నేటి బాలలే రేపటి పౌరులన్న నిజాన్ని గౌరవిస్తూ యునైటెడ్ స్టేట్స్ లో పుట్టి, ఇక్కడ పెరిగిన మన యువతను ఈ కార్యక్రమాలలో చురుకుగా పాల్గొనేలా ప్రోత్సహించడానికి మేము మా వంతు ప్రయత్నిస్తున్నాము. మన ఇంటి చిన్నారులకు మాతృ భాషా ఔచిత్యం తెలిపే "తెలుగు బడి". మన యువ బాలబాలికలకు సేవా నిరతిని పెంపొందించే "యువ స్వయంసేవ కర్యక్రమము". వివిధ సమాచార మరియు విద్యా కర్యక్రమాలు...ఇలా ఏన్నో! భవిష్యత్ తరాలకు మన సంస్కృతి మరియు సంప్రదాయాలను పరిచయం చేసి అందులో విలువను తెలియ చెప్పుట మా సంస్థ ఒక్క లక్ష్యం. ఈ లక్ష్యసాధనకు మీ విలువయిన సలహాలు మరియు ఐడియాలతో నన్ను లేదా నా టీమ్ ని సంప్రదించగలరు.

మేము వాషింగ్టన్ తెలుగు సమితి (వాట్స్)లో సమాజానికి మా సేవను అందించడానికి స్పాన్సర్షిప్పై ఎక్కువగా ఆధారపడతాము. వాట్స్ విజయానికి ప్రధాన భాగాలలో ఒకటైన స్పాన్సర్షిప్ లేకుండా సాంస్కృతిక/విద్యా కార్యక్రమాలు మరియు సమాజ సేవను నిర్వహించడం అసాధ్యం. అందువల్ల, స్థానిక వ్యాపారాలు మరియు వ్యవస్థాపకులు ముందుకు రావాలని మరియు వాట్స్ని ఉదారంగా స్పాన్సర్ చేయాలని మేము కోరుతున్నాము. భావి తరాలకు తెలుగు సంస్కృతిని పరిరక్షించి, సుసంపన్నం చేయడానికి మనందరం కలిసి ప్రపంచవ్యాప్తంగా తెలుగువారి కీర్తిని పెంచగలమని మనస్ఫూర్తిగా ఆశిస్తున్నాము.



ఇట్లు
సునీత కొతపల్లి
వాట్స్ ప్రెసిడెంట్

# సుమన్సులతో.. నమస్కారం

“దేశభాషలందు తెలుగులెస్స” అనే నానుడి నిజమైంది. ఎందుకంటె ఆనాటి ఆదికవి నుండి నేటి ఆధునిక కవి వరకూ తెలుగుభాష తియ్యదనాన్ని, గొప్పతనాన్ని, తేజస్సును, తెలుగువారి మేధస్సును కొనియాడుతున్నారనడంలో అతిశయోక్తి లేదు.
శబ్దాన్ని అక్షర బద్ధం చేయగలిగే శక్తి కేవలం తెలుగుభాషకు మాత్రమే ఉంది. జీవిత గమన సుగంధ పరిమళాలను, మాధుర్యాలను ఒకచోట కలబోస్తే తెలుగుభాష అయింది

“మంచి గుమ్మడి కన్నా
దంచిన ఎర్రని క్రొవ్వట్ల బియ్యపు కూడు కన్న
మేరు జహంగీర్ మామిడి పండ్ల కన్న
సుంకారి లేసజ్జ కంకి కన్నా
కమియ పండిన ద్రాక్ష కన్నా
చెక్కర తెగబోసి వండిన పాలబువ్వకన్నా
రసదాడి కన్న పనస తొన కన్న
ఖర్జూరం కన్నను జున్నుకన్న
ఆలతి పెరతేరియల కన్న
ఆమని తరి కొసరి కూసెడు కోయిల కూత కన్న
ముద్దులొలికెడి జవరాలి మోమికన్న
తియ్యనైన దెయ్యది
అదే మన తెలుగుభాష”



ఎందుకనగా
అటువంటి తెలుగు ఓనమాలతో, అమ్మమ్మల మురిపాలతో, తాతయ్యల ఆలోచింప జేసే ఇంద్రజాల కథలతో, పద్యాల తోరణాలతో, మామిడి పూతలతో, కోయిలల కూతలతో, ఇంటిలోని అమ్మ ఒడిలో, ఊరిలోని బడిలో అందంగా రూపు దిద్దుకున్న నిలువెత్తు రూపాలు నేడు ఖండాంతరాలు దాటి, దేశం కాని దేశంలో మేటిగా నిలబడగలిగామంటే మన మాతృభాష తెలుగు ఆశీర్వచనములే అనాదములో సందేహమే లేదు
"ఏ దేశమేగినా ఎండకాలిడినా పొగడరా నీ తల్లి భూమి భారతి" ని అనునట్లు "మనమంతా ఒక్కటే" అనే సద్భావనతో రూపుదిద్దుకున్న ఐక్యతకు మరోరూపమే "వాషింగ్టన్ తెలుగు సమితి" (WATS) కి నన్ను ఉపాధ్యక్షునిగా ఎన్నుకోవడం చాలా ఆనందంగా ఉంది
“సంఘే శక్తి: కలౌయుగే“ కావున నేటి ఈ కలియుగంలో తెలుగు సమితి సంఘం ఎల్లవేలలా మీకు తోడుగ నిలబడుతుందని సభాముఖంగా తెలియచేస్తున్నాను.

ఇట్లు
**రాజేష్ గూడవల్లి**
వాట్స్ వైస్ ప్రెసిడెంట్





వాషింగ్టన్ తెలుగు సమితి వారి తెలుగువాణి సంచిక 2024

ప్రియమైన భాషా బంధువులా,
మీ అందటికీ క్రోధి నామ సంవత్సర శుభాకాంక్షలు.

ఖండాలు దాటినా, తరాలు సాగుతున్నా, మన తీయనైన భాషనూ, ఘనమైన సంస్కృతీ, సంప్రదాయాలనూ వదులుకోని మీ అభిరుచిని తీర్చే ఉద్దేశ్యంతో ఏర్పడిన వేదికయే ఈ "వాట్స్ "మీ ఆకాంక్షే మా ఆశయం" గా సాగే ఈ వేదికకు ప్రధాన కార్యదర్శిగా... అందటినీ ఒక్క తాటి పై నిలుపుతూ, బడి సేవలను పెరుగుతున్న తెలుగు కుటుంబాలకు విస్తరిస్తూ, సాంస్కృతిక కార్యక్రమాల పరంగా సేవలను విస్తృత పరుస్తూ ముందుకు సాగే ఈ పయనాన్ని ఆస్వాదిస్తున్నాను.

మీ అందటి సమన్వయం, సహకారం - తెల్లని పాలలోని తీపి అని చెప్పను, అందమైన తెనుఁగు లోని తీయదనం అంటాను. ఉంటాను.

ఇట్లు
**మధురెడ్డి**
**జనరల్ సెక్రటరీ**



తెలుగు మిత్రులకు,శ్రేయోభిలాషులకు ముందుగ క్రోధి నామ సంవత్సర శుభాకాంక్షలు. పురాతన కాలం నుంచి వస్తున్నపండుగలలో ఉగాది పండగ ఒకటి. ఈ పండగకు భారతదేశంలో ఎంతో ప్రాముఖ్యత ఉంది. ఇలాంటి ఎంతో ప్రాముఖ్యత కలిగిన పండుగను అందరూ ఆనందంగా జరుపుకోవాలని కోరుకుంటున్నాము.ఈ సంవత్సరం మీకు శ్రేయస్సు, ఆరోగ్యం, సంపదలను తీసుకురావాలని మనసారా కోరుకుంటున్నాము.

నేను ఈ సంవత్సరము కోశాధికారి గా నా భాద్యతలను నిర్వర్తిస్తున్నాను.సంస్థ యొక్క ఆర్ధిక స్థితిని మరింత పటిష్టంగా చేయడానికి నా వంతు ప్రయత్నం చేస్తానని అందరికి మాట ఇస్తున్నాను.

ఇట్లు
**ప్రకాష్ కొండూరి**
ట్రెసరర్



శాస్త్ర సాంకేతిక రంగాల్లో ఎంత అభివృద్ధి జేరిగినా, సంఘ జీవి అయిన మనిషి ఎలా బ్రతకాలో చెపుతూ, తరాల, దేశాల మధ్య వారధిగా నిలబడే మాధ్యమం భాష. ఆ భాష, తనలో నానుడులనూ, జాతీయాలను, ప్రజల జీవితాలకు ఉపయోగ పడే సూచనలతో మన తోడై నిలబడుతుంది. అటువంటి భాషను తరువాత తరాలకు నేర్పే వాట్స్ బడి కార్యదర్శిగా, ఉల్లాస భరితమైన, ఉపయుక్తమైన కార్యక్రమాలను నిర్వహించేటాన్ని ఆస్వాదిస్తూ నూతన ప్రణాళికలను సిద్ధం చేసుకుంటున్నాను.

షడ్రుచుల ఉగాది నుంచీ, కపోతాల వంటి గాలి పటాలు, వనితలు తీర్చి దిద్దే రంగవల్లులు, మధ్యలో నింగిన వెలిగే తారలే దిగి వచ్చి నిలిచాయా అనేంత లా, వెల్లి విరిసే దీపపు కాంతులూ, మధ్యలో వచ్చే ప్రత్యేకమైన ఉత్సవాలు - నిర్వహిస్తూ ఆస్వాదించేటం వెరసి - ఇది నాకెంతో అపురూపమైన బాధ్యత.



ఇట్లు
రామ్ తమ్మినేని
కల్చరల్ సెక్రటరీ

భాషా ప్రేమికులారా! తెనుఁగు తీపి రుచి ఈ ఉగాది సందర్భంగా అందటికీ అందాలని ఆకాంక్షిస్తూ, క్రోధి నామ సంవత్సర ఉగాది శుభాకాంక్షలు.మనం ముందు తరాల వారికి పంచవలసింది కరిగి పోయే సిరులను కాదు, కలసి ఉండే కలిమిని, అది పలుకులతోనే సాధ్యం కనుక, అది మన మాతృభాష అనే పునాది పైననే జరగాలి కనుక, మనం మన భాషకు దూరం కాకూడదు అనే పై వాక్కు. అందుకే, తరువాతి తరం పిల్లలకు తెలుగు భాష పై పట్టు ఉండాలనే, నుడికారపు బడులను, తరగని తరగతులనూ నిర్వహిస్తూ, అక్కడితో ఆగకుండా, వారి వికాసానికై సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహిస్తూ, వారిని ఉత్తేజ పరుస్తూ ముందుకు నడిపించే దిశగా, మొక్కవోని దీక్షతో బాధ్యతలు నిర్వర్తిస్తున్నాను.

**"దేశ భాషలందు తెలుగు లెస్స"**



ఇట్లు
శ్రీ చింతిరెడ్డి
లెట్రెరీ సెక్రటరీ

సంబంధం పరమావధి , సమాచారం కీలకం అన్న మాటలతో ప్రారంభిస్తూ, మాతృభాష తెలుగుని విస్మరిస్తున్న ఈ రోజుల్లో, సప్త సాగరాల అవతల తెలుగువారికి, తెలుగు భాషకి ప్రాముఖ్యాన్ని ఇస్తున్న వాషింగ్టన్ తెలుగు సమితిలో పని చేసే అవకాశం లభించినందుకు ముందుగా నా కృతజతలు తెలుపుకుంటున్నాను. సంచార నిర్దేశకురాలిగా నా భాద్యతలు స్వీకరించడంలో ఆనందాన్ని అనుభవిస్తూ, నా బాధ్యతల గురించి ఒక్క మాట మీ ముందు వుంచుతున్నాను. సంచార నిర్దేశకురాలిగా సంస్థ సందేశాన్ని తయారుచేసుకోవడం, మరియు ప్రసారం చేయడంలో నేను ప్రముఖ పాత్ర పోషిస్తాను. వివిధ ప్రసార మాధ్యమాలను, మీడియా సంభంధాలను ఉపయోగించుకొని అంతర్జాలం ద్వారా మీకు మా సంస్థ చేసే పనులు సేవా కార్యక్రమాలు, సాంస్కృతిక సంబరాలు, పండగ శుభాభివందనాలు తెలుపడం నా ప్రధమ కర్తవ్యం. సంస్థని , మా తెలుగు కుటుంబ సభ్యులని, మీ అందరిని తరచూ ఒక తాటి మీదకి తేవడానికి నా వంతు కృషి చేస్తున్నాను.

మీ అందరికి శ్రీ క్రోధి నామ సంవత్సర శుభాకాంక్షలు.

"లోకా సమస్త సుఖినో భవంతు"




ఇట్లు
హరిణి దేశిరాజు
వెబ్ మాస్టర్





# DIAMOND SPONSOR

DIAMOND SPONSOR









వాషింగ్టన్ తెలుగు సమితి వారి తెలుగువాణి సంచిక 2024

## ప్రధాన విషయాలు

తరగతులు బోధించబడునవి - లెవెల్ 0, లెవెల్ 1, లెవెల్ 2, లెవెల్ 3, లెవెల్ 4.
తరగతులు శనివారం మరియు ఆదివారాల లో మాత్రమే జరపబడును.
అడ్మిషన్స్ మే మాసం నుండి మరియు తరగతులు సెప్టెంబర్ మాసం లో మొదలవుతాయి.

## విద్యా ప్రణాళిక ఈ క్రింది పట్టిక లో

| తరగతి | ప్రధాన పాఠ్యప్రణాళిక | పరిచయం |
| --- | --- | --- |
| లెవెల్ - 0 | చదువుట/వ్రాయుట: అచ్చులు<br>మాట్లాడుట/పాడుట: గేయాలు,పిల్లల పాటలు, పొడుపు కథలు, అంకెలు, బొమ్మలను తెలుగులో గుర్తించడం మొ॥నవి | చదువుట/వ్రాయుట: చిన్న చిన్న పదాలు గుర్తించడం, హల్లులు, పద్యాలు |
| లెవెల్ - 1 | చదువుట/వ్రాయుట: అచ్చులు, హల్లులు<br>మాట్లాడుట/పాడుట: చిన్న చిన్న పదాలు, రంగులు, అంకెలు, వారాలు, జంతువులు, వాతావరణ పదాలు, బంధుత్వాలు, శరీర భాగాలు, పద్యాలు , పండుగలు, దేవుళ్ళు, పురాణ కథలు మొ॥నవి | చదువుట/వ్రాయుట:<br>గుణింతాలు<br>మరియు చిన్న చిన్న పదాలు |
| లెవెల్ - 2 | చదువుట/వ్రాయుట: గుణింతాలు, చిన్న పదాలు, రంగులు, అంకెలు, వారాలు, జంతువులు మొ॥నవి<br>మాట్లాడుట/పాడుట: చిన్న కథలు, పద్యాలు, గేయాలు, పొడుపు కథలు మొ॥నవి | చదువుట/వ్రాయుట: ప్రాథమిక వ్యాకరణము , పద్య తాత్పర్యము , దినచర్య, వాక్యాలు మొ॥నవి |
| లెవెల్ - 3 | చదువుట/వ్రాయుట: చిన్న కథలు, ప్రాథమిక వ్యాకరణము, పద్యాలు, గేయాలు, దినచర్య, పదజాలం, సొంత వాక్యాలు, పదాలు, పర్యాయ పదాలు, పద్య తాత్పర్యము మొ॥నవి<br>మాట్లాడుట: పాఠ్య సారాంశం, దినచర్య మొ॥నవి | చదువుట/వ్రాయుట: కథలు, వ్యతిరేక పదాలు, వ్యాకరణం, వ్యాసాలు, వ్యాస సారాంశం మొ॥నవి |
| లెవెల్ - 4 | చదువుట/వ్రాయుట: కథలు, వ్యాకరణము, దినచర్య, వ్యాసాలు, పద్యాలు, పాఠ్య సారాంశం మొ॥నవి<br>మాట్లాడుట: వివిధ అంశాలపై మాట్లాడటం, పాఠ్య సారాంశం, దినచర్య మొ॥నవి | చదువుట/వ్రాయుట: దినపత్రికలు, ఇతర పుస్తకాలు, వ్యాసాలు, వ్యాస సారాంశం మొ॥నవి |

# తెలుగు బడి గురువుల నేపథ్యం



నేను WATS తెలుగు అధ్యాపకురాలిని. నేను తెలుగు బడి లో నాకు తెలిసింది నలుగురితో పంచుకుందామనే ఉద్దేశంతో చేరాను. ఆ ప్రయాణంలో ఎన్నో నేర్చుకున్నాను ,తెలుసుకున్నాను. మొక్క ఎదగడానికి మంచి సారవంతమైన నేల అవసరం. అది మన సంస్కృతి , భాష అయితే , అది మొక్కలైన మన పిల్లలకి సమకూర్చడం మన కనీస బాధ్యత కదా అనిపించింది. మన చేతిలోని విద్య, మన ముందు తరాలకు పంచుదాం అన్న ప్రయత్నం, తరగతిలో పిల్లలకి పాఠాలు చెబుతూ , మరుగున పడిన నా చిన్ననాటి జ్ఞాపకాలను ఎన్నో తలచుకొని , నా కుటుంబంతో పంచుకున్న సందర్భాలు ఉన్నాయి.

- మంజరి కొట్ర
B-Tech , MBA

---

చిన్నారులకు విద్యను బోధించడం పట్ల మొదటినుండి ఎంతో ఆసక్తి చేత దానినే వృత్తిగా ఎంచుకున్నాను. నా పిల్లలకు తెలుగు నేర్పించాలి అనే తపన తో తెలుగుబడి లో అడుగు పెట్టి , ఆ తరువాత మాతృభాషను ఇక్కడ పిల్లలకు బోధించడం మొదలుపెట్టి , విద్యార్థులకు తెలుగు నేర్పించేందుకు కృషి చేస్తున్నాను.

- మంజులత కంచరాపు
BSC, M.E.D



---



నేను ఒక సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ గా పనిచేస్తున్నాను. తెలుగు బడి తో నా అనుబంధం రెండు సంవత్సరాలు. ప్రతి తెలుగింటి పిల్లలికి ప్రాధమిక తెలుగు నేర్పించాలనేదే నా ధ్యేయం.

- శ్రీధర్ కొర్ల
MS

వృత్తి రీత్యా సాఫ్ట్‌వేర్ ఇంజనీర్. తెలుగు భాష పట్ల మరియు భారతీయ సంస్కృతి పట్ల ఉన్న అపారమైన ప్రేమ చేత తెలుగు బోధనను నా అభిరుచి గా ఎంచుకున్నాను.

- వెంకటలక్ష్మి నందిపాటి
MCA



---

"దేశ భాషలందు తెలుగు లెస్స" అంటే మన తెలుగు భాషలో మాత్రమే ఏ పదమైనా అచ్చులతో ముగుస్తాయి... అంత కమనీయంగా, ఆహ్లాదంగా ఉంటుంది మన తెలుగు... అంతటి అమృతమైన బాషని ఈ తరం పిల్లలికి అందించాలనే ఉద్దేశ్యంతో నేను తెలుగుబడి ఉపాధ్యాయురాలిగా చేరాను... పిల్లలికి తెలుగు పట్ల ఆసక్తి, ఇంకా ఇంకా నేర్చుకోవాలనే జిజ్ఞాస, ఉత్సుకత కలిగించాలనేదే నా ఆకాంక్ష....

శేష భవానీ, ఈమని
B-Tech



---



వృత్తిరీత్యా సాఫ్‌వేర్ ఇంజనీర్ అయినప్పటికీ ప్రవృత్తి రీత్యా కళల పట్ల, అందునా తెలుగు భాష పట్లనూ, ఆ భాషకు మాత్రమే ప్రత్యేకమైన "పద్యముల" పట్లనూ మక్కువ. అందుచేతనే ఇలా తెలుగు బోధిస్తున్నాను.

- సోమరాజు (ఇరువంటి) మాధురీ దేవి
BSC

---

వృత్తి రీత్యా మొదట్లో ఇంజినీరింగ్ కాలేజిలో లెక్చరర్ ఇప్పుడు సాఫ్ట్‌వేర్. గత పద్నాలుగు సంవత్సరాలుగా సియాటెల్ లో వుంటున్నాను. వాషింగ్టన్ తెలుగు సమితి వారి తెలుగుబడి లో పిల్లలకు గత ఆరు సంవత్సరాలుగా నాకు తెలిసిన తెలుగు బోధిస్తున్నాను. తెలుగు భాష పట్ల మక్కువ అభిమానం ఎక్కువ. తెలుగుతో పాటు అప్పుడప్పుడు గణితం , క్వాంటిటేటివ్ మరియు అనలిటికల్ రీజనింగ్ బోధించటం ఇష్టం. మన ద్వారా తెలుగు నేర్చుకొనే పిల్లలు రేపటి రోజున తెలుగు బోధించే స్థాయికి ఎదిగి తెలుగు భాషను సజీవంగా వుంచుతారని ఆకాంక్ష.

-హరినాథ్ బాబు శాఖమూరి
B-Tech







తెలుగు బడి గురువుల నేపథ్యం



దేశ భాష లందు తెలుగు లెస్స. అటువంటి తెలుగు మనం పలకడం మన అదృష్టం. ఆ అమృతాన్ని మన తరువాత తరాలకు అందించడం మన భాద్యత. అమెరికాలో పెరుగుతున్న తెలుగు పిల్లలు తమ తల్లిదండ్రుల మరయు తమ పూర్వీకుల సంస్కృతిని, సంప్రదాయాలను, ఆలోచనా విధానాలను తెలుసుకోవడానికి, తెలుగు లో సంభాషించి తమ కుటుంబ సంబంధాలను మరింత బలోపేతం చేసుకోవడానికి తెలుగు భాషను నేర్చుకోవడం చాలా ముఖ్యం. ఇది వారి ఆత్మ గౌరవాన్ని, ఆత్మ విశ్వాసాన్ని పెంచుతుంది. ఏఐ, ఆర్టిఫిషల్ ఇంటెలిజెన్స్ మన సమాజాన్ని పరుగెత్తిస్తుంటే, భాష ద్వారా అలవడే సంప్రదాయాలు ఆ పరుగుకి బాట వేస్తాయి. ఈ నేపథ్యం లో ప్రాడక్ట్ లీడర్ గా ఉద్యోగం చేస్తూ, వారాంతం లో తెలుగు బడి విద్యార్థులకు ఒక సంవత్సరం నుండి తెలుగు నేర్పుతున్నాను. వారి చేత తెలగు జాతి నిండు గౌరవం నిలబెట్టాలా చేయడం నా ధేయేయం.

హర్ష సూరె, ఎం.టెక్ ఐఐట్ బాంబే

---



నా పేరు రజిని వర్రే . నేను నార్త్ అమెరికా వచ్చి దాదాపుగా 20 ఏళ్ళు అయ్యింది. నేను 5 వ తరగతి వరకు చదువుకున్నాను. అనుకోకుండా ఒక సారి పిల్లలకి కథలు సామెతలు చెప్పడం జరిగినది. ఆ సంఘటన నాకు ఈ వయసులో ఎనలేని ఆనందాన్ని కలిగించింది. అప్పటనుండి నాకు వచ్చిన ప్రతి అవకాశాన్ని అందిపుచ్చుకుంటూ, ఇప్పుడు తెలుగు బడి పిల్లలకి జూమ్ లో క్లాస్సెస్ చెపుతున్నాను. పిల్లలు అందరూ నన్ను అమ్మమ్మ అంటూ నేను చెప్పేది విని ఆనందిస్తుంటే ఈ 75 ఏళ్ళ వయసులో ఎనలేని ఆనందంగా వుంది. నేటి తరం పిల్లలు అందరూ తెలుగులో కవుల గా అవధానులు గా వెలుగొందహాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ, మీ అమ్మమ్మ

రజిని వర్రే

---



బోధన పట్ల అమితమైన అభిరుచితో, గణిత అధ్యాపకురాలిగా నా అంకితభావం, పిల్లలకు తెలుగు బోధించాలనే లక్ష్యం, నా బోధనా నైపుణ్యాలను తెలుగులోకి విస్తరించాలనే విశ్వాసం తో WATS తెలుగుబడి కార్యక్రమంలో చేరాను.

ప్రభావతి ఖండవల్లి. MPharm








# MEGA ROYAL SPONSORS






# MEGA ROYAL SPONSORS








వాషింగ్టన్ తెలుగు సమితి వారి తెలుగువాణి సంచిక 2024

# ROYAL SPONSORS






# ఉగాది
# షడ్రుచుల గొప్పదనం

బాధను భయాన్ని మిగిల్చిన చేదు సంఘటనలను మళ్లీ మళ్లీ తవ్వకుండా గతమనే మచ్చిలోనే పూడ్చేయమని చేదు చెబుతుంది.

తలచుకుంటేనే మది పులకరించే మధుర జ్ఞాపకాలను నెమరు వేసకుంటూ ఆగక ముస్ముందుకు సాగమనీ తీపి చెబుతుంది.

ఏ పరిస్థితిలోనైనా ఎవరితోనైనా అసహనంతో పొగరు బోతుగా వగలు పడకుండా సగటు మనిషిగా బతకమని వగరు చెబుతుంది.

ఇతరులతోనున్న బంధం చేసేపని నచ్చకపోయినా కలుపుకుంటే పోతే చివరకు నీ జీవితం అందమైన మలుపు తిరిగి గెలుపు పలుకలిస్తుందని
పులుపు చెబుతుంది.

తప్పు చేయనప్పుడు ఎవరికీ తలొంచక మడమ తిప్పక గొప్పగా బతక వచ్చని ఉప్పు చెబుతుంది.


అహంకారం లేకుండా నిత్యం మరుకారం పంచుతూ పదికాలాలు వర్ధిల్లమని కారం చెబుతుంది.

ఉగాది పండుగ పచ్చడిలోనున్న ఆరు రుచులు కలిసి ఆరుగాలం బతికినంత కాలం మచ్చేలేకుండా సచ్చని సంసారంతో అన్నింటినీ కలుపుకుంటూ సాగిపొమ్మనీ.. తీపిలోని ఆనందం చేదులోని దుఖం కారంలోని అసహనం పులుపులోని ఆశ్చర్యం ఉప్పులోని ఉత్సాహం అన్ని రుచులు స్వీకరిచినప్పుడే భోజనం రుచికరం జీవితానికి ఒక అర్ధం. ఏదేమైనా ముందడుగు వేయమని ఉగాది సర్వదినం చెబుతుంది..!!











వాషింగ్టన్ తెలుగు సమితి వారి తెలుగువాణి సంచిక 2024

# ROYAL SPONSORS




# శ్రీ క్రోధి నామ సంవత్సర ఉగాది

క్రోధి నామ సంవత్సరమా -
క్రోధాన్ని కాస్త వదిలి పెట్టమ్మా!
స్వాగతం నీకిదే ఉగాదీ
తెలుగు ప్రజలకిష్టమైన సంవత్సరాదీ!

తెలుగు వారినందరినీ
పలుకరించ వస్తావు
పలుకరించి మది నెంతో
పులకరింప జేస్తావు

ఎల్లలు దాటి మేమెళ్లినా
వెతుక్కుంటూ వస్తావు
ఎనలేని సంబురాలకు
శ్రీకారం చుడతావు

పంచాంగ శ్రవణంతో
ప్రారంభింప చేస్తావు
మంచి పనులు చేయుటకు
ముహూర్తాలు పెడతావు

షడ్రుచుల పచ్చడిని
ఆరగింప చేస్తావు
అన్ని రుచుల మేళవింపు
మంచిదని చెప్తావు

కోకిలమ్మ పాటలను వెంట తీసుకొస్తావు
కొత్త కొత్త రాగాలను మా జీవితాల్లో పలికిస్తావు

స్వాగతం నీకిదే ఉగాది
తెలుగువారికి ఇష్టమైన సంవత్సరాది

క్రోధి నామ సంవత్సరమా
క్రోధం కాస్త వదిలిపెట్టవమ్మా

గ్రీష్మ తాపం తగ్గించి
వర్షపాతం పెరిగేట్లు చూడు

పాడి పంట పెరగాలి
పలువురికి మేలు జరగాలి

మనుషుల్లో మానవత్వం
మనసుల్లో మంచితనం
మరింతగా పెరగాలి
ఆనందం, ఆహ్లాదం విశ్వమంతా విరియాలి.

రచన : చిల్లర సుబ్బు శివకుమార్
హైదరాబాద్.
sivakumarchillara@gmail.com
Phone:9440131294







# MEGA ROYAL SPONSORS






## మేష రాశి

**ఆదాయం 8, వ్యయం : 14, రాజపూజ్యం : 4, అవమానం: 3**

శ్రీ కోధి నామ సంవత్సరంలో మేష రాశివారికి గురు, శని బలం అనుకూల ఫలితాలనిస్తుంది. ఆదాయం బావుంటుంది. చేపట్టిన పనుల్లో విజయం సాధిస్తారు. ఆలోచనా విధానం అద్భుతంగా ఉంటుంది. తెలుగు సంవత్సరాది ఆరంభం కొంత అసంతృప్తిగా ఉన్నప్పటికీ ఆ తర్వాత పరిస్థితులు అనుకూలంగా మారుతాయి. వివాహాది శుభకార్యాలు జరుగుతాయి.

## మేష రాశి

**ఆదాయం: 2 వ్యయం 8, రాజ్యపూజ్యం 7, అవమానం: 3**

శ్రీ క్రోధినామ సంవత్సరం వృషభ రాశివారికి బాగానే ఉంటుంది. శని, గురు గ్రహాలు అనుకూల స్థానంలో ఉండడం వల్ల మీకు మంచి అనుకూల సమయం. చేపట్టిన పనులు సక్సెస్ ఫుల్ గా పూర్తవుతాయి. వైవాహిక జీవితం సంతోషంగా ఉంటుంది. స్థిరాస్తులు కొనుగోలు చేస్తారు. ఉన్నత పదవులు పొందుతారు. అయితే కొన్ని ఆకస్మిక నిర్ణయాల వల్ల నష్టపోతారు, అపనిందలు, అపవాదులు ఎదుర్కోవాల్సి వస్తుంది. వాహన ప్రమాదాలున్నాయి జాగ్రత్త.

## మేష రాశి

**ఆదాయం 5, వ్యయం : 5, రాజపూజ్యం: 3, అవమానం 6**

మిథున రాశివారికి గతేడాది కన్నా క్రోధి నామసంవత్సరం అద్భుతంగా ఉంటుంది. గురుడు, శని , రాహువులు మంచి స్థానంలో ఉండడం వల్ల వృత్తి వ్యాపారాల్లో ఉన్నత స్థితికి చేరుకుంటారు. మీ తెలివితేటలతో ఎంతటివారినైనా మెప్పించగలరు. ఆరోగ్యం బావుంటుంది. అప్పుల బాధల నుంచి విముక్తి చెందుతారు. గౌరవం పెరుగుతుంది.

## మేష రాశి

**ఆదాయం 14, వ్యయం 2, రాజపూజ్యం 6, అవమానం 6**

శ్రీ క్రోధి నామ సంవత్సరంలో కర్కాటక రాశివారికి అష్టమ శని వల్ల అనారోగ్య సమస్యలు వెంటాడుతాయి. అయితే గురుడు శుభ స్థానంలో ఉండడం వల్ల కష్టాన్ని ఎదుర్కొని దూసుకెళ్లె ధైర్యం మీ సొంతం అవుతుంది. అన్ని రంగాలవారు వృద్ధిలోకి వస్తారు. గృహ నిర్మాణ ప్రయత్నాలు ఫలిస్తాయి. కుటుంబంలో సంతోషం ఉంటుంది. వివైహిక దీ గురుడు శుభస్థానంలో ఉన్నందుకు ఎంత కష్టమైన పనులనైనా సక్సెస్ ఫుల్ గా పూర్తి చేయగలరు.

## మేష రాశి

**ఆదాయం: 2 వ్యయం: 14, రాజపూజ్యం: 2, అవమానం 2**

సింహరాశివారికి ఈ ఏడాది మనోబలమే కానీ గ్రహబలం అంతగా లేదు. అష్టమంలో రాహువు, దశమంలో గురువు మిమ్మల్ని అష్టకష్టాల పాలు చేస్తారు. ఏ పని ప్రారంభించినా పోరాటం చేస్తేకానీ ఫలితం సాధించలేరు. అనారోగ్య సమస్యలుంటాయి. అనవసర వివాదాలు వెంటాడుతాయి. ఆదాయం బాగానే ఉన్నా మనశ్శాంతి ఉండదు. మీ తెలివితేటలు, ఆత్మవిశ్వాసమే ముందుకి నడిపిస్తుంది.

## మేష రాశి

**ఆదాయం 5, వ్యయం: 5, రాజపూజ్యం: 5, అవమానం: 2**

ఈ రాశివారికి శ్రీ క్రోధి నామ సంవత్సరం మిశ్రమ ఫలితాలనిస్తోంది. బయటకు గంభీరంగా కనిపిస్తారు కానీ లోలోపల భయం వెంటాడుతుంది. ఎలాంటి తప్పు లేకపోయినా మాటలు పడతారు, డబ్బు సమయానికి చేతికి అందదు. సొంత పనుల కన్నా ఇతరుల పనులపై శ్రద్ధ పెరుగుతుంది. మీ నుంచి ఉపకారం పొందినవారే మీకు కీడు చేస్తారు. అనవసర ఖర్చులు పెరుగుతాయి. అనవసర ఖర్చులు పెరుగుతాయి.





## మేష రాశి

**ఆదాయం 2, వ్యయం 8, రాజపూజ్యం 1, అవమానం 5**

తులా రాశివారికి ఈ ఏడాది దైవబలం కలిసొస్తుంది. ఏ పని అనుకున్నా ఎంచక్కా పూర్తిచేసేస్తారు. వృత్తి, వ్యాపారాల్లో ఆదాయం పెరుగుతుంది. స్థిరాస్తులు వృద్ధి చేస్తారు. అవమానాలు,అపనిందలు ఎదురైనా వాటిని అధిగమించి దూసుకెళ్తారు. ఎనిమిదో స్థానంలో గురుడు సంచారం వల్ల కుటుంబంలో ఒత్తిడి పెరుగుతుంది.

## వృశ్చిక రాశి

**ఆదాయం 8, వ్యయం 14, రాజపూజ్యం : 4 అవమానం: 5**

గడిచిన ఏడాది కన్నా శ్రీ క్రోధి నామ సంవత్సరం వృశ్చిక రాశివారికి అనుకూల ఫలితాలున్నాయి. ఏడో స్థానంలో ఉన్న గురుడు మిమ్మల్ని వృత్తి వ్యాపారాల్లో మంచి స్థానంలో నిలబెడతాడు. గతేడాది ఎదుర్కొన్న ఇబ్బందుల నుంచి చాలా రిలీఫ్ ఉంటుంది. ఏలినాటి ఇంకా ఉన్నప్పటికీ ఆ ప్రభావం పెద్దగా ఉండదు. మానసిక ధైర్య మిమ్మల్ని ఉన్నతంగా నిలబెడుతుంది. కుటుంబ సభ్యులతో మనస్పర్థలు వస్తాయి అవే సర్దుకుంటాయి.

## ధనస్సు రాశి

**ఆదాయం 11, వ్యయం 5, రాజపూజ్యం: 7, అవమానం 5**

ధనస్సు రాశివారికి శ్రీ క్రోధి నామ సంవత్సరం మంచి ఫలితాలనే ఇస్తుంది. ఆదాయం బావుంటుంది కానీ ఖర్చులు కూడా అలాగే ఉంటాయి. బంధు మిత్రుల్లో ఆదరణ పెరుగుతుంది. మీ వ్యవహారాల కన్నా ఇతరుల విషయాలపై ఎక్కువ శ్రద్ధ చూపిస్తారు. కొన్ని సమస్యలు వెంటాడినా గురుబలం వల్ల ఆఖరి నిముషంలో బయటపడతారు.

## మకర రాశి

**ఆదాయం 14, వ్యయం: 14, రాజపూజ్యం: 3, అవమానం 1**

మకర రాశివారికి శ్రీ క్రోధి నామ సంవత్సరం మంచి ఫలితాలనే ఇస్తోంది. ఏ పనినైనా జాగ్రత్తగా ఆలోచించి చేస్తారు. మీ ఆత్మవిశ్వాసం మిమ్మల్ని ముందుకి నడిపిస్తుంది. ఆదాయంతో పాటూ ఖర్చు కూడా పెరుగుతుంది. స్థిరాస్తులు వృద్ధి చేస్తారు. ప్రయాణ సమయంలో జాగ్రత్త అవసరం.

## కుంభ రాశి

**ఆదాయం 14, వ్యయం: 14 రాజపూజ్యం : 6, అవమానం 1**

కుంభ రాశివారికి శ్రీ క్రోధి నామ సంవత్సరంలో సెప్టెంబరు వరకూ అన్ని విధాలా కలిసొస్తుంది. కష్టమైన పనులైనా పూర్తిచేస్తారు, ఆదాయం బాగానే ఉంటుంది. సెప్టెంబరు నుంచి చికాకులు, అనారోగ్య సమస్యలు, ఏదో తెలియని భయం, ఏం మాట్లాడినా వివాదాలు, పనిలో అడ్డంకులు మొదలవుతాయి.

## మీన రాశి

**ఆదాయం 11, వ్యయం 5, రాజపూజ్యం 2, అవమానం: 4**

మీన రాశివారికి శ్రీ క్రోధి నామ సంవత్సరంలో ఎలినాటి శని ఉన్నా గురుబలం మంచి ఫలితాలను అందిస్తోంది. స్త్రీ మూలకంగా మీ జీవితంలో వెలుగు వస్తుంది. ఏడాది ఆరంభంలో సమస్యలన్నా ద్వితీయార్థం బావుంటుంది. పట్టుదలతో అనుకున్న కార్యాలు సాధిస్తారు. కుటుంబంలో సంతోషం పెరుగుతుంది. శత్రువులు మిత్రులుగా మారుతాయి.

# PLATINUM SPONSORS











# DIAMOND SPONSORS



# శ్రీ క్రోధి నామ సంవత్సర ఉగాది

**ఆంధ్రులు _ ఉగాది ప్రాశస్త్యం**

"ఉగాది ఎవరు జరుపుకుంటారు? ఎందుకు జరుపుకుంటారు? అమ్మమ్మ" మనుమలు కిరణ్, పవన్ అడిగారు తాతయ్యను

"ఉగాది గురించి చెప్పేముందు తెలుగు వారు తెలుగు రాష్ట్రాల గురించి చెపుతాను వినండి" అన్నాడు తాతయ్య

"చెప్పు తాతయ్యా తెలుగువారి గురించి మాకు తెలుసుకోవాలనుంది " అన్నారు మనుమలు

"తెలుగువారిని ఆంధ్రులు అని కూడా అంటారు. పూర్వం ఆంధ్రులను చోళులు, పల్లవులు, చాళుక్యులు, కాకతీయులు మొదలైన రాజులు పాలించారు. బ్రిటీషు పరిపాలనా కాలంలో మద్రాసు ప్రెసిడెన్సీ లోభాగంగా ఉండేది. తెలుగు మాట్లాడేవారికి ప్రత్యేక రాష్ట్రం కావాలని తెలుగు తెలంగాణా ఏమైంది? వారు ఉద్యమించారు . పొట్టిశ్రీరాములు ప్రాణత్యాగంతో కర్నూలు రాజధానిగా 1953 అక్టోబరు 1 న ఆంధ్రరాష్ట్రం ఏర్పడింది. అయితే రాయలసీమ కోస్తా ప్రాంతాలు కలిపి ఈ రాష్ట్రం ఏర్పడింది."

"మరి తెలంగాణా ఏమైంది ? " అడిగాడు కిరణ్

"తెలుగు మాట్లాడే తెలంగాణా ప్రాంతం హైదరాబాద్ నిజాం ఆధీనంలో ఉండేది . భాషా సంయుక్త రాష్ట్రాల ప్రాతిపదికన 1956 నవంబరు 1 వ తేదీన తెలంగాణా ప్రాంతాన్ని ఆంధ్ర రాష్ట్రంలో కలిపి విశాలాంధ్రగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఏర్పడింది."

"తెలంగాణా ప్రత్యేక రాష్ట్రం కదా !" అడిగాడు పవన్

"ఆంధ్రప్రదేశ్ ఏర్పడిన కొన్నాళ్లకి మళ్లీ వేర్పాటు ఉద్యమాలు తలెత్తాయి . దాని ఫలితంగా 2014 జూన్ 2న తెలంగాణా రాష్ట్రం ఏర్పాటైంది. ఆంధ్రప్రదేశ్ , తెలంగాణా రెండు రాష్ట్రాలైనా అందరూ మాట్లాడేది తెలుగే. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ లో రాయలసీమ , కోస్తా జిల్లాలు ఉన్నాయి అన్నాడు తాతయ్య

"ఆ ప్రాంతాల గురించి చెప్పవా తాతయ్య"

"**రాయలసీమ:** రాయలసీమ రత్నాలసీమ. కృష్ణదేవరాయలు పరిపాలించిన ప్రాంతం. వేమన, వీరబ్రహ్మేంద్రస్వామి పుట్టిన ప్రదేశము. వాగ్గేయకారుడైన అన్నమయ్య రాయలసీమకు చెందినవాడు. తరిగొండ వెంగమాంబ లాంటి అనేకమంది సాహిత్యకారుల జన్మించిన నేల. తిరుమల తిరుపతి, శ్రీశైలం, మహానంది మొదలైన పుణ్యక్షేత్రాలు, పెన్నా నది, తుంగభద్ర, కృష్ణానదులు ప్రవహిస్తున్నాయి. రాయలసీమ అనగానే వునకు గుర్తుకొచ్చేది రాగిసంకటి, కలంకారీచిత్ర లేఖనం

**కోస్తా ప్రాంతం:** సముద్ర తీర ప్రాంతం. వరి పండించే పొలాలు. గోదావరీ, కృష్ణా, పెన్నా నదుల సాగరసంగమం ఈ ప్రాంతం. పెడన కలంకారీ కి, ఉప్పాడ నేత పరిశ్రమకు, దుగ్గిరాల పసుపుకు, ఆత్రేయపురం పూతరేకులకు, కాకినాడ కాజాలకు ప్రసిద్ధి చెందాయి. మన్యం వీరుడు అల్లూరి సీతారామ రాజు, పొట్టి శ్రీరాములు కోస్తా ప్రాంతానికి చెందినవారు. విశాఖ బీచి, అరకువేలి అందాలు చూడాలి. కొండపల్లి, ఏటికొప్పాకా బొమ్మలకు, పెడన కలంకారీ కి కోస్తా ఆంధ్రుల ప్రత్యేకం . కూచిపూడి నాట్యం దేశ విదేశాల్లో ప్రసిద్ధి చెందినది.

**తెలంగాణా:** భారతదేశంలో 29 వ రాష్ట్రంగా ఏర్పడింది. దక్కను పీఠభూమితో భాగం. గోదావరి, కృష్ణా నదుల పరీవాహక ప్రాంతం. కాకతీయుల రాజధాని ఓరుగల్లు నేటి వరంగల్లు . రాజధాని హైదరాబాద్ . బాసర జ్ఞాన సరస్వతీ దేవాలయం, భద్రాచలం, యాదగిరి గుట్ట, వేములవాడ ఆధ్యాత్మిక కేంద్రాలు . కుంటాల జలపాతం, చార్మినార్. గోల్కొండ కోట పర్యాటక ప్రదేశాలు . హైదరాబాదు హైటెక్ సిటీగా ప్రసిద్ధి చెంది అనేక మందికి ఉద్యోగావకాశాలు కల్పిస్తున్నది . అనేకమంది కవులకు , కళాకారులకు , సాహితీవేత్తలకు పుట్టినిల్లు తెలంగాణా. ఆంధ్రప్రదేశ్, తెలంగాణా రెండు రాష్ట్రాలైనా మాట్లాడే భాషలో యాస మారినా అందరూ మాట్లాడేది తెలుగు భాషే అందరూ అన్నదమ్ములే. " అన్నాడు తాతయ్య.





# శ్రీ క్రోధి నామ సంవత్సర ఉగాది

"అయితే వీళ్లు ఉగాది ఎలా జరుపుకుంటారు" అడిగాడు కిరణ్"

ఉగాది అసలు సిసలైన తెలుగు పండుగ ఈ పండుగ తో తెలుగు సంవత్సరం ప్రారంభమవుతుంది. ఉగాది అనగా 'యుగమునకు ఆది' అనగా ప్రారంభము. ఈ రోజున బ్రహ్మ సమస్త సృష్టి ని ప్రారంభించాడని పురాణాలు చెప్తున్నాయి ఉగాదికి చెట్ల ఆకులు రాలిపోయి కొత్తగా చిగురిస్తాయి. వసంత ఋతువు తో తెలుగు సంవత్సరాది ప్రారంభమవుతుంది. ప్రభవ నుంచి అక్షయ వరకు అరవై తెలుగు సంవత్సరాలు ఈసారి 2024 ఉగాది పేరు క్రోధి నామ సంవత్సరం ఈ రోజు అన్ని మంచి పనులు ప్రారంభిస్తే ఏడాది అంతా సంతోషంగా ఉంటారని నమ్మిక.

"ఇండియాలో మిగతారాష్ట్రాల వాళ్లు జరుపుకోరా తాతయ్య"

"మరాఠీలు గుడిపడ్వా అని, మలయాళీలు విషు అని, సిక్కులు వైశాఖీ బెంగాలీలు పాయ్ ల బైశాఖ్ అని జరుపుకుంటారు. తమిళులు ఉగాదిని పుత్తాండు అని అంటారు . వారి ఉగాది ఎప్రియల్ 14 న వస్తుంది. ప్రతి రాష్ట్రంలోను ఉగాది పచ్చడిని చేసుకొని తింటారు.

"ఉగాది పచ్చడి అంటే ఏమిటి తాతయ్య"

ఉగాది అనగానే గుర్తుకు వచ్చేది ఉగాదిపచ్చడి . షడ్రుచుల సమ్మేళనం ఉగాది . జీవితంలో వచ్చే కష్టసుఖాలను అనుభవించాలని గుర్తు చేసేది ఉగాది పచ్చడి. ఆరు రుచుల సమ్మేళనం ఉప్పు మన జీవితంలో ఆనందం పులుపు చింతపండు తెలివిగా వ్యవహరించాలని చేదు వేపపువ్వు బాధను దిగమింగి భరించాలని తీపి బెల్లం సంతోషానికి ప్రతీకగా కారం సహనం కోల్పోవద్దని వగరు పచ్చి మామిడికాయ సవాళ్లను ఎదుర్కోవాలని తెలియ చేస్తాయి

ఉగాది నాడు ముఖ్యమైనది పంచాంగం శ్రవణం కొత్త సంవత్సరంలో రాశిఫలాలు, ఆదాయ వ్యయాలు, ఆ ఏడాది పంటలు ఎలా ఉండబోతున్నాయి , ఏరువాక ఎలా సాగాలి మొదలైన విషయాలు తెలుసుకుంటారు.

"ఇంకా ఏమి చేయాలి తాతయ్య " అడిగారు పిల్లలు

"ఆలస్యంగా నిద్ర లేవకూడదు . సంతోషంగా ఉండాలి అన్ని మంచి పనులు చేయాలి. అది వరకు కాలంలో పెద్దలు కొత్త గొడుగు కొనుక్కోంటే ఏడాది మొత్తం డబ్బులు ఉంటాయని చెబుతారు. విసన కర్రలు కూడ కోని పంచేవారు. రాబోయేది ఎండాకాలం కనుక అవి ఉపయోగ పడతాయని ముందు జాగ్రత్త గా చెప్పేవారు"

ఉగాది పచ్చడి రెడీ అందరూ రండి అని అమ్మమ్మ కేకేసింది.

"పదండి పదండి అందరూ ఉగాదిపచ్చడి తిని జనమంతా సుఖంగా ప్రశాంతంగా ఆయరారోగ్య ఐశ్వర్యాలతో విలసిల్లాలిని భగవంతుని ప్రార్థిద్దాం పదండి" అన్నాడు తా తయ్య



సర్వేజన సుఖినోభవంతు

సరోజినీదేవి కర్లపాలెం

# కోదండ రామా

నీ షోడశ గుణములనుతించేలేము గానీ నీవొసగే రక్షణనూ, నీ నీరజ నయనాలలో కురిసే వాత్సల్యామృతమునూ మాత్రము, ధరాత్మజ నాథా! మా హక్కుగా భావించేంతగా నిన్ను మా మనసులలో నింపేసుకున్నాము.

మధుర సుధారసమైతే ఒక స్థాయి వరకూ గ్రోలితే సరి పోవునేమో కానీ, నీ దయారసం మాత్రం ఎంత త్రావినా మఱింత కావాలనే అనిపిస్తుంది!

అంతేనా! ఈ పాంచభౌతికమైన దేహమైతే శుష్కించి పోతుంది, మఱి ఆ తరువాత మా ముందు తరముల వారికి ఈ "భక్తి" మార్గాన్ని అందించేటమెలాగ అనే బెంగ కలుగగానే మాకు తట్టిన తలంపు, నీవు ఈ ధరపై ఉదయించిన చోటనే నిన్ను మాకున్న శక్తితో నిలుపుకోవాలని.

అంటే, కేవలం కొన్ని శతాబ్దాల క్రితం జరిగిన ధ్వంసాన్ని పూడ్చుకోవాలన్న పంతము కాదు, నీవు మాకై ఇలకు మరల దిగి తోడుండాలన్న ఆరాటము.

అందుకే, నిన్ను నీవు ఉదయించిన చోట, ఆ బాల రాముని రూపము లోనే నిలుపుకున్నాము.

ఎన్నో ఏళ్ల పాటు ఎదురు చూచి, నీ తండ్రి పుత్ర కామేష్టి యాగము చేశాక కానీ నాడు అవతరించని నీవు, నేడు మాత్రం, "భక్త సులభుడ"వై, నీ నామమును జయ జయ జయ ధ్వనితో సమ్మేళవించి స్మరించేగానే మము కనికరించావు.

ఇటువంటి నీకు, మేము ఏమి ఇచ్చి మా ధన్యత తెలుపగలమయ్యా! కేవలం సవినయ పూర్వక భక్తి వందనము తప్ప!

**ఆట వెలఁది:**

నీకు సేవ చేసి నిండుగ మోదము
పొందు భాగ్య మొసగు ముక్తి ధామ!
నెగ్గి నాము గాద యొగ్గక నేటికి
దాశరథి! పరీక్ష దాటి! దేవ.

**కందము:**

దశరథునకు పట్టెనుగా
దశ తిరిగి నిను సుతునిగను తానొందుటకై
దశ కంఠ హరా రామా
శశి వదనా మము దయగొను జానకి నాథా.





శార్దూలవిక్రీడితము
మా దైవమ్మ! నరోత్తమా ధరను సామాన్యుండవై యుంటివే
వేదంబుల్ పరిరక్ష చేయుటకు సంప్రీతిన్ చరించేవయా
కోదండంబును పట్టి దాశరథి యే క్రోధంబు నీవొందవే
నీ దాక్షిణ్యము నీవిధమ్ము మదిలో నిండేను ధర్మాశ్రితా.

కందం
రామా రామా రామా
నామము ముమ్మార్లు చదివి నావను సుళువున్
శ్రీ మారుతి పూజ్య! జనులు
ప్రామాణికముగ దెలుపుచు భళి! దాటెదరే.

కందం
ఆరాటము యున్నను ప్రజ
నీ రాకకు వేచి యుండి నియమము తోడన్
పారాయణ గావించుట
తారక రామ! నిను నొసగి! దరి చేర్చునటా.

కందం
నీ ఆలయముకు రామా
నీ ఆగమనము జరుగుట నిముషము గాదే
మా అందఱి నిష్ఠను గని
నీ అనుమతి నొసగినావ! నీరజ నేత్రా.

దుర్గమాధురి



# DIAMOND SPONSORS









వాషింగ్టన్ తెలుగు సమితి వారి తెలుగువాణి సంచిక 2024

# సమస్యాపూరణం

**1 "తాటక "పూజరాలనుచు . . . "**

తాపసతిల్లక కొట్టం ఇంపురన్ నేటికి రామదర్శనము నీవలసిన్ లభియించె మాకు ఆ హాటక గర్భ లేనినములు - అందముగా 'ఫలియించె మా ఎదన్ చేటును పొందినీకరఘుసేవన భాగము నిచ్చినావు ... పూజ్యురాలనుచు తాపసులెల్లరు కొలిచిరి ఇంపునన్ ..//

భావం - ఓ తాటక, నీవంటు ఒకదానివి ఉండుట వలన మా కంటి మునులకు ఇన్నాళ్ళలు రామదర్శనం కలిగినది . నీవు ఆపద పొంది మాకు మాత్రం రామపాద సేవన భాగ్యము కలిగించినవు. ధనురాలవు తల్లి.

**2. పెండ్లియాడి రాజు బిచ్చమెత్తే " సమస్యాపూరణం**

పెండ్లియాడి రాజు బిచ్చమితె అన్నపూర్ణమైన నిన్ను పెండ్లియాడివిన్ అనుచు శివుడు నేలకూడి యాజ్ఞ సరి వరుడు హరుడు వలపు తల ఎ - వలపు కల బిచ్చం మ్ము పెండ్లి యాడి రాజు చిచ్చమెత్తె,


భావం:- నీవు అర్నపూరవు, బిచ్చమెత్తి అలవాటు ఉన్న శివుడు ఆనాటి నుండి తన మామ దగ్గర వలపులకొసం బిచ్చముపై





విష్ణుర్లింగమ్
సంస్కృతోపన్యాసకులు
భాగ్యనగరమ్

# పద వినోదం - 1



**అడ్డం:**

1. కవి సార్వభౌముడు
3. త్రివిక్రముడు
6. కొప్పు అటునుండి
8. Jack fruit
10. నూనె యంత్రం
11. త్రిగుణాలలో మొదటిది
13. ప్రణవ నాదం / ప్రణవం
15. కట్టు / ఏర్పాటు
18. రామ మంత్రం
21. ముసలి తనం
22. హనుమంతుడు / కోతి
24. పుర్రె చెదిరింది
26. చేయి

**నిలువు:**

1. శ్రీరంగం శ్రీనివాసరావు
2. సాయిబాబా విభూధి
3. వంశ పారం పర్యం చివర లేదు
4. తెలుగు అక్షరమాల
5. తిరగబడ్డ సీతాపతి
7. చెట్టు
9. Pineapple మొదలు లేదు
10. స్త్రీ పాటకి
2. మందు
14. బీజాక్షర చక్రం
16. ఆగ్రా లోనిది
17. గుడి
19. సూర్యుడు
20. ముగింపు
22. ఏరు
23. గది
25. రాణి గారి భర్త

అనంత శ్రీరాం





# MEGA ROYAL SPONSORS








# ఉగాది (యుగాది)

ఒక మనిషి పుట్టి కొంతకాలముండి చనిపోవుట అందరికి తెలిసిన సత్యమే. మనిషి పుట్టిన దినమును జన్మదినమని అంటారు. అట్లే ప్రపంచము పుట్టిన దినమును యుగ ఆది అనెడివారు. అది కొంతకాలమునకు యుగాది అయి ఇప్పుడు ఉగాది అయినది. నేటి కాలములో చాలామంది తమ పుట్టిన రోజును ప్రతి సంవత్సరము పండుగగా చేసుకొంటున్నారు. పూర్వకాలములో వ్యక్తిగత పుట్టిన దినములు ఎవరు జరుపుకోక, సమిష్టిగా ప్రపంచము యొక్క పుట్టిన దినమును చేసుకొనెడివారు. ఆ దినమునకే యుగ ఆది అని పేరు పెట్టి అన్ని పండుగల కంటే గొప్పగా చేసుకొనెడివాడు. ఆది అనగా మొదటిది అని అర్థము. అందువలన సృష్టి మొదలైన దినమును ఆదివారముగా పేరు పెట్టారు. ఆదివారము వారములో మొదటి దినమై ఉండుట వలన, ఆ దినమును ప్రతివారం చిన్న పండుగగా చేసుకొనెడివారు. సృష్టి ఆదివారంతో మొదలగుట వలన ఆ దినము పండుగలాగ పిండివంటలను చేసుకొని, దేవునికి నైవేద్యము పెట్టి తాము తినెడివారు. వారములో ఆరు దినములు పనిచేస్తూ, ఆదివారము పనిచేయక పండుగగా చేసుకొనెడివారు. పూర్వము ఆదివారమంటే సృష్టి మొదటి దినమును పవిత్రభావము అందరికి ఉండి ఆ దినమున పవిత్రముగా ఉండి దేవుని జ్ఞానమును తెలుసుకొనెడివారు. అందువలన మన పెద్దలు ఆదివారము సెలవు దినముగా పెట్టారు.

సృష్టికి కొలమానంగా యుగములు కలవు. జనవరి ఒకటవ తేదీ అనేది నూతన సంవత్సరాది అని అందరికి తెలిసినా, సృష్టి అనేది యుగాది రోజు మొదలు అయినందున ఆ రోజునే సంవత్సరానికి మొదటి దినముగా చెప్పుకోవాలి. ఇప్పుడు మనము 38వ సంవత్సరమైన క్రోధి నామ సంవత్సరంలోకి అడుగుపెడు-తున్నాము. ఇది కలియుగములో 5125వ సంవత్సరము. ఇందువులు (హిందువులు) కొందరు ఇప్పుడు కూడా యుగాది పండుగను గొప్ప భావముతో చేయుచున్నారు. యుగాది రోజు క్రొత్తగుడ్డలు ధరించడమే కాక, శుచిగా శుభ్రముగా ఉంటూ భోజనము కంటే ముందు యుగాది పచ్చడిని ప్రసాదముగా తీసుకొంటారు. పూర్వము పచ్చడిని ప్రసాదము అని అనెడివారు. అందువలన యుగాది పచ్చడిని దేవుని పూజలో పెట్టి తర్వాత కుటుంబములోని వారందరికీ పంచెడివారు. సృష్ట్యాదిలోనే అన్ని పుట్టాయనుటకు గుర్తుగా మామిడి చెట్లు, వేపచెట్లు మొదలగు చాలా చెట్లు పూత పూయును. పూత పూసి పూతలోనుండి కాయ తయారగుట యుగాది సమయములోనే జరుగును. పూత, కాయ క్రొత్త సృష్టికి నిదర్శనముగా దేవుడుంచాడు. పూతనుండి పుట్టినది కాయ. గర్భము నుండి పుట్టినది కాయము (శరీరము). కాయగానీ, కాయముగానీ సృష్టి ఆదిలో దేవుని చేత తయారైనవే. అందువలన దైవసృష్టి అయిన జగతి అంతయు యుగాదిలోనే పుట్టినవని తెలియజేయు నిమిత్తము చెట్లకు ఆ సమయము లోనే పూత పిందె వచ్చునట్లు దేవుడు చేశాడు. దేవుడు సృష్టించిన జీవులలో ఆరు మంచి గుణములు, ఆరు చెడు గుణములున్నట్లు దేవుడే చేశాడు







వాషింగ్టన్ తెలుగు సమితి వారి తెలుగువాణి సంచిక 2024

# ఉగాది (యుగాది)

జీవులనగా మనుషులు కావచ్చును, జీవమున్న చెట్లు కావచ్చును. మనుషులలో ఆరు సంఖ్యలో గుణములను ఉంచిన దేవుడు అదే ఆరు సంఖ్యలో రుచులను చెట్లలో నింపి పంపాడు. వేపచెట్టులో చేదు, చింతచెట్టులో పులుపు, తుమ్మచెట్టులో వగరు, మిరప చెట్టులో కారము మొదలగు ఆరు రుచులను వివిధ చెట్లలో దేవుడే పెట్టాడు.

యుగాది సమయములో పూయు పూతలు అన్ని రుచులు కల్గియున్నవి. అందువలన జ్ఞానమును తెలిసిన పెద్దలు ఆరు రుచులు కల్గిన పూతలను తెచ్చి దేవుని ముందర పెట్టి వాటినే ప్రసాదముగా స్వీకరించుచున్నారు. ఆ విధముగా చేయుటలో జ్ఞానుల భావము ఈ రకముగా ఉండెడిది —"మాలోనున్న ఆరు గుణములకు ప్రతీకగా ఆరు రుచులున్న పూతలకు దేవుడవైన నీకు చూపించుచున్నాము. ఆరు రుచులను తిని లేకుండా చేయుచున్నాము. అదే విధముగా మాలోని ఆరు గుణములను లేకుండా చేసుకొంటామనీ, యుగాది ప్రసాదమును తిని జ్ఞానులు చూపించెడివారు."

సనాతనముగా వచ్చు యుగాది పండుగ ఇందూ సంప్రదాయములలో ముఖ్యమైనది. ఇందూ సంప్రదాయములలో ప్రతి పనికి చాలా అర్థముండును. పెద్దలు పెట్టిన అర్థమును వదిలివేసి అర్థము లేకుండా మన ఇష్టమొచ్చినట్లు చేయు పనులు సంప్రదాయములు అనబడవు. అందువలన యుగాదిని పెద్దలు చెప్పినట్లు, వారు చేసినట్లు ఇప్పటినుండి మనమూ చేద్దాము. యుగాదిలో పూర్తీ విశిష్టతను గుర్తు పెట్టుకొని, జగతి యొక్క పుట్టుక ఆ దినమే జరిగినదని తెలిసి, పవిత్రభావముతో ఆచరించితే అది నిజమైన యుగాది పండుగ అగును.

Sarada Goteka



# GOLD SPONSORS











# GOLD SPONSORS




## Nirmanam Solutions LLC

*Protect your family With tailer solutions*

Name : Kalyani Basavabattula
Mobile : 425-499-1429
Email : bkyani@gmail.com

## PLATINUM SPONSOR












# నిజమైన ఉగాది

-డా|| గెలివి సహదేవుడు

అత్తాకోడళ్ల మధ్య — ఆరళ్లు సాధింపులు అంతరించి ఆప్యాయతానురాగాలు
సంతరించుకున్ననాడు ఉగాది

అన్నదమ్ముల మధ్య — దాయాదిమత్సరాలు గతించి ప్రేమ వాత్సల్యాలు
పెంపొందిన నాడు ఉగాది.

గురువు శిష్యుల మధ్య — కృత్రిమమైన తెరలు తొలగి అజ్ఞానతిమిరాలు కరిగి భక్తి
గౌరవము పరిమళించిన నాడు ఉగాది

భార్యభర్తల మధ్య — డబ్బు, బంగారాల డాంబికత్వము మలిగి ప్రేమశృంగారాల
శాశ్వతత్త్వము ఫలించిన నాడు ఉగాది

యజమాని సేవకుల మధ్య — అధికార దర్పాల బధిరాంధకత్వము తొలగి కారుణ్యదాక్షిణ్యాల
చిరుదివ్వె వెలిగిననాడు ఉగాది

బంధుమిత్రుల మధ్య — ఆస్తి అంతస్థుల తారతమ్యాలుడిగి / స్నేహ సౌహార్ధాల
పారవశ్యము పల్లవించిననాడు ఉగాది

జీవుని దేవుని మధ్య — బాహ్యాచేష్టల కృత్రిమత్వము సురిగి అంతశ్శుద్ధి తోడి
ఆత్మనైవేద్యము అంకురించిననాడు ఉగాది

మనిషి మనిషీ మధ్య — మానవత్వపు విలువలు, సౌమనస్యపు చెలిమి ఐకమత్యపు
కలిమి, కలిసి నిలిచిన నాడు ఉగాది

గడిచిన యుగాలలో ఓ ఉగాణి !
నీ పరాక్రమమెట్టిదో మేమెరుగము.
ఈనాడు జీవనసరళి సక్రమమార్గాన నడుపుటకు యిదే మా ఆహ్వానము
ఈ భువి దివిగా సందనవనిగా మారాలని,
స్వర్గసౌఖ్యాల భోగలాల సత్వము కావాలని నేకోరను,
ప్రాణం కాపాడగ తిండి, మానం కాపాడగ గుడ్డ
జీవనయానం సాగించటానికో గూడు, కష్టం సుఖం చెప్పుకోను ఓ తోడు
కలకాలం జనులంతా కళకళలాడాలని
కలికాలంలో సైతం విభేదాల పొరలు వీడాలని
కులం, మతం, భాషా, ప్రాంతం పేద ధనిక వర్గవైషమ్యాలతో
అతలాకుతలమై ఈ లోకం నరకం కాకూడదని ......... ఓ ఉగాది

ఈ అభీష్టము నాది. మాది నీదీ మనందరిదీ !
లోకాస్సమస్తా స్సుఖినోభవన్తు!

Dr. సహదేవుడు MS



# పదవినోదం - 1 (Answers)

| | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|
| 1 శ్రీ | నా | 2 ధు | డు | | 3 వా | మ | 4 ను | 5 డు |
| శ్రీ | | ని | | | ర | | 6 డి | ము |
| | 7 మా | | 8 ప | 9 న | స | | | రా |
| 10 గా | ను | గ | | 11 స | త్వ | 12 గు | ణం | |
| య | | | 13 ఓం | | | ళి | | 14 యం |
| 15 ని | 16 య | 17 మం | | 18 తా | 19 ర | క | 20 మం | త్రం |
| | 21 ము | ది | మి | | వి | | గ | |
| 22 వా | న | రం | | 23 అ | | 24 క | ళం | 25 రా |
| గు | | | 26 క | ర | ము | | | జు |

అనంత శ్రీరామ్









# GOLD SPONSORS

Huntington


Sridhar Devineni
Compass
Broker

m 503.333.9884
sridhar.devineni@compass.com
700 110th Ave NE #270, Bellevue, WA 98004


# శ్రీ క్రోధి నామ సంవత్సర ఉగాది

## ది కాంప్లిమెంట్ క్యాంపెయిన్: ప్రేమ మరియు సానుకూలతను వ్యాప్తి చేయడం, ఒక సమయంలో ఒక అభినందన

హే! మనం తరచుగా పట్టించుకోని అద్భుతమైన వాటి గురించి మాట్లాడుకుందాం: పొగడ్తల శక్తి. యుక్తవయసులో, ఒక సాధారణ, హృదయపూర్వక అభినందనలు ఒకరి రోజుపై భారీ ప్రభావాన్ని చూపగలవని నేను గ్రహించాను, ఎందుకంటే వారి కోసం ఏమి జరుగుతుందో మీకు ఎప్పటికీ తెలియదు. ఇది మాకు ఏమీ ఖర్చు చేయదు, అయినప్పటికీ ఇది ఒకరి మానసిక స్థితిని ప్రకాశవంతం చేసే సామర్థ్యాన్ని కలిగి ఉంటుంది, వారి ఆత్మగౌరవాన్ని పెంచుతుంది మరియు వారి ముఖంలో చిరునవ్వును తీసుకురాగలదు. ఈ బ్లాగ్‌లో, పొగడ్తలు ఇవ్వడం ఎందుకు అంత విలువైనది, అది స్వీకరించేవారిని మరియు ఇచ్చేవారిని ఎలా సానుకూలంగా ప్రభావితం చేస్తుందో తెలుసుకుందాం మరియు హృదయపూర్వక అభినందనలను వ్యాప్తి చేయడానికి మరియు ప్రతిదానిలో మంచిని కనుగొనే అందాన్ని స్వీకరించడానికి ఒక సవాలును ప్రారంభిద్దాం.

## నిజమైన అభినందనల ప్రభావం

ఎవరైనా మీకు నిజమైన కాంప్లిమెంట్ ఇచ్చిన సమయం గురించి ఆలోచించండి. అది మీకు ఎలా అనిపించిందో గుర్తుందా? ఇది బహుశా మీ ఉత్సాహాన్ని పెంచింది, మీరు ప్రశంసించబడిన అనుభూతిని కలిగించింది మరియు మీ విశ్వాసాన్ని పెంచింది. సరే, ఇతరులకు కూడా అదే జరుగుతుంది. హృదయపూర్వక అభినందనలు అందించడం ద్వారా, ఒకరి జీవితంలో సానుకూల మార్పును కలిగించే శక్తి మనకు ఉంది. ఇది వారి దుస్తులు, వారి ప్రత్యేక లక్షణాలు లేదా వారి అద్భుతమైన విజయాల గురించి కావచ్చు - అది ఏమైనప్పటికీ, దానిని గుర్తించి, అభినందిద్దాం.





## దయ యొక్క అలల ప్రభావం

పొగడ్తల అందం ఏమిటంటే, వాటి ప్రభావం ప్రారంభ గ్రహీత కంటే చాలా ఎక్కువగా ఉంటుంది. మన మాటలతో ఒకరిని యథార్థంగా ఉద్ధరించడానికి మనం సమయాన్ని వెచ్చించినప్పుడు, అది దయ యొక్క అలల ప్రభావాన్ని సృష్టిస్తుంది. ఆ వ్యక్తి వేరొకరికి సానుకూలతను అందించవచ్చు మరియు చక్రం కొనసాగుతుంది. కాంప్లిమెంట్ క్యాంపెయిన్‌లో పాల్గొనడం ద్వారా (మరిన్ని వివరాలు బ్లాగ్‌లో ఉన్నాయి), మా కమ్యూనిటీల అంతటా ప్రేమ, ఆనందం మరియు ప్రోత్సాహాన్ని వ్యాప్తి చేయడానికి మేము ఉత్ప్రేరకంగా ఉండవచ్చు. మనం సృష్టించగల సానుకూల వాతావరణాన్ని ఊహించుకోండి!

## కాంప్లిమెంట్ ఇచ్చే వ్యక్తిగా ఉండటం వల్ల కలిగే ప్రయోజనాలు

పొగడ్తల యొక్క ముఖ్య ఉద్దేశ్యం వేరొకరి రోజును ప్రకాశవంతం చేయడమే అయితే, అది ఇచ్చేవారికి అనేక విధాలుగా ప్రయోజనం చేకూరుస్తుంది. మనం ఇతరులలోని మంచిని చురుగ్గా వెతుకుతున్నప్పుడు మరియు అభినందిస్తున్నప్పుడు, అది జీవితంలోని సానుకూల అంశాలపై దృష్టి పెట్టడానికి మన ఆలోచనను మారుస్తుంది. దృక్కోణంలో ఈ మార్పు మన స్వంత శ్రేయస్సును మెరుగుపరుస్తుంది, మన స్వంత రోజువారీ జీవితంలో మరింత ఆశావాద మరియు కృతజ్ఞతతో కూడిన దృక్పథాన్ని అభివృద్ధి చేయడంలో మాకు సహాయపడుతుంది. అదనంగా, మరొకరికి మంచి అనుభూతిని కలిగించడం ద్వారా, మన ఆత్మగౌరవాన్ని పెంచడం మరియు ఇతరులతో మన సంబంధాలను బలోపేతం చేయడం, సమాజంలో మనకు మరింత ప్రియమైన మరియు విలువైన అనుభూతిని కలిగించే ఆనందాన్ని వ్యాప్తి చేయడంలో ఆనందాన్ని పొందుతాము.





# శ్రీ క్రోధి నామ సంవత్సర ఉగాది

## ఛాలెంజ్: హృదయపూర్వక అభినందనలు

నాతో ఒక ఛాలెంజ్‌లో చేరమని నేను మిమ్మల్ని ఆహ్వానిస్తున్నాను – ప్రతిరోజూ కనీసం ముగ్గురిని అభినందించడం మా లక్ష్యం. అది స్నేహితుడు కావచ్చు, కుటుంబ సభ్యుడు కావచ్చు, సహోద్యోగి కావచ్చు లేదా అపరిచితుడు కావచ్చు. ఎవరితో సంబంధం లేకుండా, వారి బలాలు, వారి ప్రయత్నాలను లేదా వారి గురించి మీరు నిజంగా మెచ్చుకునే వాటిని నిజంగా గుర్తించడానికి కొంత సమయం కేటాయించండి. ఇది వారి ప్రత్యేక శైలి, వారి దయ లేదా వారి విజయాలు కావచ్చు. ప్రేమ, సానుకూలత మరియు ప్రశంసలను వ్యాప్తి చేసే అవకాశంగా ఈ సవాలును స్వీకరిద్దాం. ఇది నిజంగా మన హృదయాల నుండి వస్తున్నదని నిర్ధారించుకుందాం, ఎందుకంటే అది నిజమైన మరియు నిజమైన అనుభూతిని కలిగిస్తుంది! మరింత మంది వ్యక్తులను చేరుకోవడానికి "అభినందన ప్రచారాన్ని" విస్తరించేందుకు ఎవరైనా మీ స్నేహితులు, విద్యార్థులు మరియు కుటుంబ సభ్యులకు ఈ సవాలును తీసుకురావచ్చు, తద్వారా మరింత అద్భుతమైన వ్యక్తులు విలువైనదిగా భావిస్తారు! కాంప్లిమెంట్ ఛాలెంజ్‌తో "కాంప్లిమెంట్ క్యాంపెయిన్" ప్రారంభం కావాలని ఎదురుచూస్తున్నాను :)

కొన్నిసార్లు ప్రతికూలతతో నిండినట్లు భావించే ప్రపంచంలో, దయతో కూడిన సాధారణ చర్యల ద్వారా మార్పు చేయగల శక్తి మనకు ఉంది. "కంప్లిమెంట్ క్యాంపెయిన్" మనల్ని పొగడ్తల శక్తిని స్వీకరించమని మరియు ప్రేమను పంచమని ప్రోత్సహిస్తుంది, ఒక్కోసారి నిజమైన అభినందన. కలిసి, మనం ఒకరి రోజును ప్రకాశవంతం చేయవచ్చు, వారి ఆత్మవిశ్వాసాన్ని పెంచవచ్చు మరియు సానుకూలత యొక్క అలల ప్రభావాన్ని సృష్టించవచ్చు. కాబట్టి, సవాలుకు ఎదగండి, ప్రతిదానిలో మరియు ప్రతి ఒక్కరిలో మంచిని కనుగొనండి మరియు హృదయపూర్వక అభినందనల ద్వారా ప్రపంచాన్ని మంచి ప్రదేశంగా మారుద్దాం.

మీరు కథనాన్ని ఆస్వాదించారని ఆశిస్తున్నాను!

వ్రాసిన వారు: **Taanvi Arekapudi**



## GOLD SPONSORS

SUNSHINE PARTNERS GROUP
SWETHA SANGEPU
631-672-5991

Rama's
KITCHEN
AUTHENTIC HOMESTYLE FOOD



వాషింగ్టన్ తెలుగు సమితి వారి తెలుగువాణి సంచిక 2024

### సీసము - Shiva

అన్నపూర్ణమ్మనీ కర్ధభాగమవగ
భుక్తికి నీకింక పుట్టెయేల
భూతలమంతయు పుణ్యస్తలమవగ
మంచు గిరులపైన మనగనేల
కేశసంరక్షణ లేశమైననులేక
జడధారివైయుండి జపములేల
శస్త్రంబుశూలంబు వస్త్రంబు భస్మంబు
విషమేలగరళానవిస్మయముగ

### ఆటవెలది - Shiva

మూడు కన్నులేల మొక్కోపి యవనేల
అడుగగానెవరమునుడువనేల
చిత్రమైనలీలచీమైన కుట్టదు
నీది యాజ్ఞ లేక నీల కంఠ

### శార్దూలము -Rama

శ్రీరామారఘునందనామనహరా సీతాపతీపూరుషా
తారాభర్తృనిమంత్రివానరమహాత్మాలింగనాసన్నుతా
పారావారమదంపుఘాతశరసాభ్యాసాదయాసాగరా
నారామావినసొంపుగాపొగడగానాకేటి సామర్ధ్యమా

### సీసము -Rama

కమలాప్త వంశజ కమనీయ నాముండు
శివచాపమునుద్రుంచె సీత కొఱకు
మరులొల్కసిరులొల్కమనముహర్షింపంగ
వరమాల దొడిగెను వారి జాక్షి
దశరథ మహరాజుధరపుత్రి జానకి
నయమువినయమెంచి నాదరింప
జనకుడురారాజు తనయకన్యాదాన
మొనరించె రాముండు మోద మొంద

### తేటగీతి - Rama

రాముడయ్యెను కళ్యాణ రాముడపుడు
పూల వర్షంబు కురిసెను పుడమిపైన
ద్విజులు దివిజులుదివ్యంపు దీవెనలతో
ముంచిరవనినిశోభన ముట్టిపడగ

### సీసము- Sun

కశ్యపు డదితికి గారాల కొమరుడు
కనులు జలదరించు కాంతివాడు
ఏకచక్ర రథము నేడు గుఱ్ఱంబుల
నిత్యము చరియించునియతివాడు
ఉత్తరంబునబోవ నూత్తేజితుండయ్యె
మాఘమాసంబున శ్లాఘ తిథిని
పంచభూతంబుల ఫలమగు సృష్టిని
గాయత్రి మంత్రాన గాచు వాడు

### ఆటవెలది - Sun

సంధ్య వంద నంబు శ్రద్ధగ చేయగ
అతిశయాద్భుతములనతిగనిచ్చు
మాంస చక్షువులతొ మానవు డిలచూచు
విష్ణు దేవు డతడె జిష్ణు డతడె



**Dr. Jagannatha Swamy Iragavarapu**



# శ్రీ క్రోధి నామ సంవత్సర ఉగాది

03-24-2024,
సియాటిల్.

ప్రియాతిప్రియమైన మాష్టారు గారికి,

ఆచార్యదేవోభవ. ప్రపంచంలో గల ప్రేమనంతా రంగరించి, పిల్లలందరిపైన కురిపించి, సిరివెన్నెలగా చిలకరించి, వన్నెల వెన్నెల జలకాలాడించి మురిపించిన ఘనత మీదే.తల్లిదండ్రులు పిల్లల పైన,కుటుంబసభ్యుల పైన మరియు బంధువుల పైన మాత్రమే ప్రేమను చూపిస్తారు.కాని మీరు తరతరాల పిల్లలను మీ అక్కున చేర్చుకొని, ఆప్యాయంగా పలకరించి,లాలించి,పాలించి,నీతిపాఠాలు బోధించిన తీరు ప్రపంచానికి మేమంతా ప్రేమవల్లరి వేయాలనే కదా!

అప్పట్లో అల్లరిచేసే వయసు మాది. నా క్లాస్ మేట్ జాన్ అనుకుంటా నిన్ను ప్రేమిస్తున్నాను అని నాతో అన్నప్పుడు అమాయకంగా "వాడు నన్ను ప్రేమిస్తున్నాడుట సార్!" అని మీకు ఫిర్యాదు చేసాను.అప్పుడు మీరు పెళ్లాం ఒక్కతే కాదురా!స్నేహితుడైనా ఎవరైనా ప్రేమించవచ్చు, నువ్వూ ప్రేమించు అన్నప్పుడు అర్థం కాలేదు సార్. ప్రస్తుతం విదేశంలో నేను ఎందరెందరో మిత్రులతో మమతానురాగాలతో కలసి ఉన్నాను మాష్టారూ!

నాకింకా ఆరోజు గుర్తుంది.మా అమ్మా నాన్నా నన్ను హాస్టల్లో చేర్చి వెళ్ళిన మరునాడు,అమ్మమీద బెంగతో పాఠశాలలో ఏడుస్తున్నప్పుడు, మీరు నన్ను దగ్గరకు తీసుకొన్నారు.అమ్మను తీసుకురాలేను కానీ నీకేం కావాలో అడుగు అంటూ, నాకు ఇడ్లీలు పెట్టి అమ్మకంటే ఎక్కువగా చూసుకున్నారు. ఎలా మరచిపోతాను మిమ్మల్ని మాష్టారూ!

మీ పర్యవేక్షణలో నేను, నా మిత్రబృందం ఎన్నెన్నో పోటీల్లో బహుమతులు గెలుచుకొన్నాం. సైన్సుఫెయిర్లు,జిల్లా,రాష్ట్ర స్థాయి పోటీలకు తీసుకు వెళ్లినప్పుడు,మేము సరిగ్గా తిన్నామో లేదో? అని మీ కంటే ముందు మా బాగోగులే చూసేవారు.బహుమతులు,గెలుపు మాదైనా, మీ ముఖంలో కనిపించిన ఆనందం నాకు ఇప్పటికీ జ్ఞాపకమే మాష్టారూ!

మీ ఇంటి గురించి మీరు పట్టించుకున్నారో లేదో తెలియదు మాష్టారూ! అందరికంటే ముందే బడిలో అడుగుపెట్టి, బడినే గుడిగా, పిల్లలందరినీ దైవాలుగా భావిస్తూ మా సుఖాన్నే మీరు కోరుకుంటూ, అహర్నిశలూ మాగురించే ఆలోచిస్తూ, బడి కోసం,మా కోసం,సౌకర్యాల కోసం,రేపటి నవసమాజం కోసం,మీరుపడిన శ్రమ అంతా ఇంతా కాదు.మీకోసం ఏదీ దాచుకోలేదు.

మీరు పంచిన ప్రేమపథంలో,సేవాదృక్పథంతో,నీతి-నిజాయితీలతో, నేను,నా మిత్రులు నడుస్తున్నాం. నా గుండె గుడిలో ఎప్పటికీ దేవుడు మీరే మాష్టారూ!

మీలాంటి మేష్టారు ఒక్కరుంటే చాలు మా "స్టారు"మారడానికి.రాబోవు ఉగాదికి మీదగ్గరకు రావాలని అనుకొంటున్నాను.

విదేశంలో ఉన్నాననే గానీ , స్వదేశానికి ఎప్పుడెప్పుడు వచ్చి మీపాదపద్మాలకు తృప్తిగా నమస్కరిస్తానా అని ఎదురు చూస్తూ.......

ఉగాది శుభాకాంక్షలతో,
నిడసనమెట్ల శేషగిరిరావ్.
విశ్రాంత రాజప్రధానోపాధ్యాయ.
కాకినాడ.



ఇట్లు
తమ విద్యార్థి,
విస్సు(విశ్వనాథం).



వాషింగ్టన్ తెలుగు సమితి వారి తెలుగువాణి సంచిక 2024

శ్రీ క్రోధి నామ సంవత్సర ఉగాది


## తెలంగాణ సంస్కృతి



తెలంగాణ పాటరో,
గుండెల్ని తాకురో!
బతుకమ్మ ఆటరా
ఊరంతా జాతరా!
బోనాల పండుగలో
పోతరాజు ఆడురో!
పచ్చి కుండ మీద ఎక్కి అమ్మోరు వచ్చును
రానున్న రోజుల్లో జరిగేది
చెప్పును
మహంకాళీ అమ్మవారు
మా గొప్పగ దీవించును
వేములాడ రాజన్న
కొమురవెల్లి మల్లన్న
యాదగిరి నరసన్న
మా కిష్టమైన దేవుళ్ళు
కోరిన కోర్కెలన్నీ ప్రసాదించే మా గొప్ప సాములు.
మాటల్లో ఆప్యాయత
మనుసుల్లో మంచితనం
ఇదే కదా ప్రత్యేకత తెలంగాణ జనాల్లో
ఏదైనా అనాలంటే ముఖం మిందే అంటారు
ఎనక నుండి ఎప్పుడూ గోతుల్ని తీయరు.
ఎవర్నైనా నమ్మితే నెత్తినెట్టుకుంటారు
నమ్మక ద్రోహం చేస్తే నేలకేసి కొడతరు.



ఏ ప్రాంతం వారైనా, ఏ తీరం వారైనా
ఇక్కడొచ్చి చేరితే
ప్రేమగ ఆహ్వానిస్తారు
అక్కున అలుముకుంటారు.
పండుగకు పిలుస్తరు
అలై బలై చేస్తరు.
జొన్న రొట్టె రాగిముద్ద
తైదులతో అంబలి
తియ్యనైన భక్షాలు
మాకిష్టమైన తిండి.
సక్కినాలు, సర్వేపిండి
పల్లి చెక్కలండి
మెమెంతో మెచ్చేటి పిండి వంటల్లెండి
తెలంగాణ అన్నపూర్ణ
తెలంగాణ స్వర్గ సీమ
తెలంగాణ హైదరాబాద్
తెలంగాణ సైబరాబాద్
భాగ్యాలను పండించే
భాగ్యసీమ తెలంగాణ!
జై తెలంగాణ!



రచన: సుబ్బు శివకుమార్ చిల్లర
2-2-20/1/c, Flat no:503
Vijaya Sri Sai Avenue
DD colony
Hyderabad Telangana 500013
pH 9440131294
email: sivakumarchillara@gmail.com

కంద పద్యము ("చ" గుణింతముతో)

చరవాణి శృతి మించి వాడిన కలుగు నష్టములు

చరవాణులు కరములలో
చెరలో శిశువులు! హతవిధి చెడగన్ మతులున్
చురచురలాడుచు తనువులు
చురుకు దనమ్మును విడువగ శోభలుఁ జారున్

తేట తెనుఁగు నేర్చుకుంటూ నిష్కల్మషమైన మనసుతో ఉండే బాలలకు ఎప్పుడూ జయమే కలుగునని:

దేశము మారినన్ విడక తేటగ తీయగ నేర్చు బాలలే
యాశయ సాధనన్ మనసు నంబరమంతటి పట్టు చూపుచేన్
శ్వాసగ సాగిపొమ్మ! మది స్వచ్ఛత నిండిన వానికెన్నడున్
కోశము నిండి యుండును వికుంఠ పురమ్మును పోలినట్లుగన్




ఇరువంటి (సోమరాజు) మాధురీ దేవి
కలము పేరు: నాగిని





## DIAMOND SPONSORS



# వాషింగ్‌టన్ లో తప్పక దర్శించవలసిన ప్రసిద్ధికెక్కని ఉచిత పర్యాటక ప్రదేశాలు

## Washington's must watch, not so popular places.

Manjari Guturu


వాషింగ్టన్ లో కుటుంబ సమేతంగా తప్పక దర్శించవలసిన ప్రసిద్ధికెక్కని ఉచిత పర్యాటక ప్రదేశాలు ఎన్నో వున్నాయి.అవును మీరు చదివినది కరెక్టే, ప్రసిద్ధికెక్కనివి. ఇవి వినోదము కోసమే కాక ప్రసిద్ధికెక్కిన వాటితో సమానంగా విజ్ఞానము, మార్పు మరియు ప్రేరణ కోసంకూడా ఎంతో తోడ్పడుతాయి. ఉదాహరణకి ఇక్కడ కొన్ని చెప్పుకుందాము

### గం వాల్, పైక్ ప్లేస్ మర్కెట్, Gum Wall

1428 Post Aly, Seattle, WA 98101
https://www.pikeplacemarket.org/vendor/the-gum-wall/

పేరు చాలా విచిత్రంగా వుందికదా, దీని చరిత్ర కూడా అలానే వుంటుంది మరి.





1990 లొ పొస్ట్ ఆలి (Post Alley) మర్కెట్ థియేటర్ షోల కోసం జనాలు బారులు తీసి వేచివున్నప్పుడు సరదాగ చూయింగ్ గం నమిలి ఆ గొడలకి అతికించేవాళ్ళంట. అది సాంప్రదాయం గా మారి పెద్ద కళలా తయారయ్యిందట. ఆ వీదిని దర్శించేవారు అదే పనిగా చూయింగ్ గం నమిలి గోడకి అతికించడం , ఆ రంగురంగుల గోడ ముందు ఫొటోస్ తీసుకొవడం మొదలుపెట్టారట. ముప్పై సంవత్సరాలలో 2015 లో మాత్రమె దానిని శుభ్రం చెసారట. ఈ వింత గోడ ఇప్పుడు దేశ ప్రశిధికెక్కినది. ఎక్కడెక్కడి నుండో పర్యాటకులు వచ్చి దీనిని సంధర్శించి ఫొటోలు తీసుకోని ఫేస్బుక్లో, ఇన్స్టాగ్రాంలో పెట్టుకుంటారట. ఇంక దీనిని ఇన్స్టాగ్రాం స్పాట్ అంటారట.





### వాటర్ ఫ్రంట్ పార్క్, పియర్-62 , Waterfront Park pier-62

1951 Alaskan Way, Seattle, WA 98101 | https://waterfrontparkseattle.org/

ఇది కొత్త పార్క్ అండోయ్,
ఈ మద్యనే తెరిచారు.





ఝస్ట్, పైన చెప్పిన గం వాల్ నుండి ఎడమచేతి వైపు మెట్లుదిగి కిందకు వెళ్ళండి, అక్వేరియం దగ్గర రోడ్డు దాటితే దాని పక్కన్నె ఈ పార్క్ వుంది.పార్క్, ఎలియట్ బే మీదుగా కట్టారు.అందుకే వాటర్ ఫ్రంట్ పార్క్ అన్నారట. సందర్శించిన వాళ్ళు చాలా ఆహ్లాదకరంగా వుందని చెప్పారు. ఒక వైపు ఎలియట్ బే, దానిమీద వెళ్ళే పెద్ద పెద్ద నౌకలు, ఒక వైపు గుండ్రంగా తిరుగుతూ సియాటిల్ గ్రేట్ వీల్ ( Great Wheel ), ఇంకో వైపు ఆకాశాన్ని అంటే భవనాలు, పిల్లలు ఆడుకోవడానికి ప్లే ఏరియ, ఎంతో ఉల్లాసం కలిగించే స్థానిక కళాకారుల ప్రదర్శనలు, అద్రుష్టం బాగుండి మబ్బులు లేకుంటే మౌంట్ రేనియర్ (Mt Rainier) దర్శనం, ఇంకా ఎన్నెన్నో చూడవచ్చు. ఇంతకంటె ఇంకెంకావాలండి మనసు తనివితీరడానికి? దీని నిర్మాణానికి మన యూడబ్లూ (University of Washington) విద్యార్థుల చేయికూడ ఉందట.ప్రాజెక్ట్ వర్ఖులా చెసి యాజమాన్యాన్ని మెప్పించి వాళ్ళ ఆలొచనలు కూడా అందులో వాడేలా చెసారట. మరి ఈ ప్రదేశాన్ని దర్శించడానికి ఎప్పుడు బయలుదేరుతున్నారు?

### బ్రూస్లీ సమాధి స్థలము, Bruce Lee grave site




బ్రూస్లీ అంటే ఎవరికి తెలియదు మన తరం వాళ్ళకి? మరి మీ పిల్లలని అడిగి చూడండి ఎంచెప్తారో? ఎందుకు తెలుసుకోవాలంటారా? ఆయన పెద్ద హీరొ, ఆయన ఒక ఆధర్శం, ఆయన జీవితం ఎందరికో స్ఫూర్తి. ఆయన ఒక మార్షల్ ఆర్తిస్టే కాదు, మంచి నటుడు కూడా ( Enter the Dragon-మొదటి సినిమ). అలా ఎన్నో సినిమాల లో హీరోగా నటించారు. దేశ వ్యాప్తంగా ఎన్నెన్నో మార్షల్ ఆర్ట్స సంస్థలు స్థాపించారు.సియాటిల్లొ 5 సంవత్సరాలు మాత్రమె వున్నా, ఆయన జీవితంలో ఎన్నో మధుర స్మృతులు ఇక్కడే జరగటం వల్ల ఆయనకి ఈ ఊరు అంటే చాలా ప్రేమ అంట. అందుకే ఆయన హాంగ్ కాంగ్లో చనిపోయినా, సమాధి ఇక్కడ కాపిటల్ హిల్ (Capitol Hill), లేక్ వ్యు సిమెటరీ (Lake view cemetery) లో కట్టించారట. ఆయన కొడుకు బ్రాండన్ సమాధికూడా పక్కన్నే వుంది. అక్కడి నుండి చూస్తే ఆయన ఇష్టంగా గడిపిన ప్రదేశాలన్నీ కనపడతాయట. ఆయన సమాధి స్థలము నుండి యూనివర్సిటీ ఆఫ్ఫ వాషింగ్టన్ (ఆయన వెళ్ళిన విధ్యా సంస్థ), లేక్ వాషింగ్టన్, చుట్టుప్రక్కల ప్రకృతి, మొదలుగునవి ఎంతో అందంగా కనపడుతాయి. ఆవరణం అంతా ప్రశాంతంగా వున్నట్లు అనిపిస్తుంది. ఆయన గురుంచి మరిన్ని విషయాలు తెలుసుకోవాలంటే ఇంక వింగ్ లూక్ మ్యుజియం (Wing Luke Museum) వెళ్ళాల్సిందే. చైనా టౌన్ లొ ఆయన మొట్టమొదత నివశించిన ప్రదేసాలలోనే ఈ మ్యుజియం నిర్మాణించారట. మరి మన విహారయాత్రలో అదికూడా చూసేస్తె సరిపోతుంది, ఏమంటారు? కాని దీనికి మాత్రం టిక్కెట్టు వుందండి.



# HAPPY UGADI

మీకు మీ కుటుంబ సభ్యులకు

## ఉగాది శుభాకాంక్షలు





## PLATINUM SPONSORS

REMIT2ANY



# SILVER SPONSORS



**Nakshatra Fashions Flavours**



KELLY RIGHT
real estate

AAKARSHANA CREATIONS
A



వాషింగ్టన్ తెలుగు సమితి వారి తెలుగువాణి సంచిక 2024


# GOLD SPONSORS





haply
Happy homes, happy neighborhood
www.haply.app



టీచర్. ప్రపంచం లో ప్రేమకు చిహ్నం గా నిలిచిన ప్రదేశము ఏది. ?
అని అడిగారు
క్లాస్ లో అంతా ముక్తకంఠంతో
" తాజమహల్ " అని చెప్పారు
కానీ ఒక విద్యార్థి మాత్రం "
"" రామ సేతువు " అని చెప్పాడు
టీచర్. " ఎలా " నువ్వు చెప్పింది
ఏమిటి " అని అడిగాడు.





రాముడు కట్టిన వంతెన. రాముడు తన భార్యను విడిపించుకొని రావడానికి కట్టిన వంతెన. అంతేగాని భార్యను సమాధి చేయడానికి కాదు. అది కూడ ఆక్రమించుకొన్న భూమి పై కాదు. రాముడు ఏక పత్ని వ్రతం కలవాడు. మహిళలకు గౌరవం ఇచ్చాడు అదే షాజహాన్ కు అనేక మంది భార్యలు అందులో చాలా మంది బానిస వనిత లే. రాముని సైన్యం లో వారే సేతువు కట్టారు. షాజహాన్ వద్ద గల బానిస లు తాజమహల్ కట్టారు పాపం కరువు కు భయ పడి బానిస లైనారు. రాముడు వంతెన కట్టిన వారిని గౌరవం తో చూశా డు అక్కున చేర్చు కున్నాడు. అంతేగాని ఇలాంటి వంతెన మరి ఎవ్వరూ కట్ట కూడదని చేతులు నరి కీయ లేదు. టీచర్ తో పాటు మిగతా విద్యార్థులు కూడా అప్రతి భు లైనారు. చరిత్రను కొత్తగా వ్రాసే వారు రావాలి.








మహాకవి కాళిదాసు ఒకనాడు మండు వేసవిలో మిట్ట మధ్యాహ్నం ఒక కుగ్రామానికి చేరుకున్నాడు. దాహం వేయడంతో కాళిదాసు ఓ గుడిసె దగ్గరకు వెళ్ళి"దాహంగా ఉంది, నీళ్లు ఇవ్వండి"అని అడుగుతాడు....
గుడిస లోపల నుండి ఓ ముసలావిడ బయటకు వచ్చి 'మీరెవరు?ఎక్కడనుండి వస్తున్నారు? ' అంటుంది....
కాళిదాసు "నేను ఎవరో తెలియకపోవడం ఏంటి? నేను ఓ పెద్ద పండితుడను. ఎవరిని అడిగినా చెబుతారు" అని అంటాడు....
ఆ మాటలు విన్న ముసలావిడ నవ్వి..'మీరు అసత్యమాడుతున్నారు. మీరంత గొప్పవారైతే ప్రపంచంలో ఇద్దరు బలవంతులెవరో చెప్పండి' అంటుంది....
కాళిదాసు కాసేపు ఆలోచించి "నాకు తెలియదు. గొంతు ఎండి పోతుంది, ముందు నీళ్లు ఇవ్వండి" అని బతిమాలుకుంటాడు..
"ఆ ఇద్దరు బలవంతులు ఆకలి, దాహం.
ఇప్పుడు చెప్పండి మీరు ఎవరు?"అని మళ్ళీ అడుగుతుంది ముసలావిడ....
ఈసారి 'నేను బాటసారి'ని అంటాడు కాళిదాసు....
అయితే ఈ లోకంలో అలసిపోకుండా సంచరించే ఇద్దరు బాటసారులు ఎవరూ అంటూ ప్రశ్నిస్తుంది ముసలావిడ....
తెల్ల ముఖం పెట్టి మాతా! "నీళ్ళు ఇవ్వండి. లేకుంటే దాహంతో చనిపోయేలా ఉన్నాను" అంటూ ప్రాదేయపడతాడు కాళీదాసు....
వాళ్ళు సూర్యచంద్రులు' అని తెలిపి"మరి మీరెవరో సెలవివ్వండి. నీళ్లిస్తాను" అంటుంది ముసలావిడ....
కాళిదాసు దీనంగా "నేను అతిథిని" అని బదులిస్తాడు....
"మీరు మళ్ళీ అసత్యం చెబుతున్నారు. ఈ సృష్టిలో అతిథులు ఇద్దరే ఒకటి ధనం, రెండోది యవ్వనం అవి ఎప్పుడు వస్తాయో పోతాయో ఎవరికీ తెలియదు" అంటుంది ముసలావిడ...
కాళిదాసు "నా సహన పరీక్ష తరువాత చేద్దురు. ముందు నీళ్లు ఇవ్వండి" అని వేడుకుంటాడు....
"ఈ ప్రపంచంలో ఇద్దరే సహనశీలురు వారెవరో శెలవివ్వ గలరా" అంటూ...బిక్కమొహం వేసిన కాళీదాసుతో "ఒకటి భూమి, రెండోది వృక్షం" అని భోద పరచి" ఇప్పుడు నిజం చెప్పండి మీరెవరు?" అని మళ్ళీ అడుగుతుంది ముసలావిడ....
ఓపిక నశించిన కాళిదాసు "నేను మూర్ఖుడను.ఈ మూర్ఖుడికి ఇప్పుడైనా నీళ్లివ్వండి" అని సాగిల పడతాడు....
ఆ అవ్వ నవ్వుతూ" ఇదీ అసత్యమే. ఈ రాజ్యంలో ఇద్దరే మూర్ఖులున్నారు. ఒకరు ఈ రాజ్యాన్ని పాలించే రాజు. అర్హత లేకున్నా ప్రజలపై పెత్తనం చెలాయిస్తున్నాడు. రెండోవాడు ఆ రాజు మెప్పు కోసం అసత్య వాక్యాలు చెప్పే పండితుడు" అని అంటుంది....
ఆ జవాబుతో కాళిదాసుకు కనువిప్పు కలుగుతుంది. ఆ అవ్వ కాళ్ల మీద పడి క్షమాపణలు కోరుతాడు. ఆ అవ్వ సరస్వతీదేవిగా సాక్షాత్కరించింది.*
'నాయనా! విద్యతో వినయం వృద్ధి చెందాలి, అహంకారం కాదు. కీర్తి, ప్రతిష్ఠల మాయలో పడిపోయిన నీ బుద్ధిని సరి చేయటానికే ఈ పరీక్ష' అని మంచినీరు అందించి దాహం తీరుస్తుంది. విద్య, అధికారం, ధన బలము తో మనిషికి అహంకారం పెరగకుండా చూసుకోవాలి.

భావం రాగం తానం అంటే భారతం భారత ఇది శబ్దానికి ఉన్న అర్థం.
ఈ శబ్దం అక్షరాల నుంచి కూడా పుడుతుంది. క్షరం కానిది, నాశము లేనిది,
అక్షయమైనది - అక్షరం.

ఈ అక్షరాలను వివిధ విభాగాలుగా మన విభజిస్తాము. కొన్ని ప్రాతిపదికలతో, సూత్రాలతో.
ఇదే విధానం అన్ని భాషల లోనూ ఉంటుంది, ఆంగ్లం లోనూ ఉన్నదే ఇది.
తెలుగు లో అటువంటి ప్రధానమైన విభాగాలు - అచ్చులు, హల్లులు. ఇది ధ్వని పరంగా.
మరి జీవనవిధాన పరమైనవి అంటూ ఉంటాయి, భాష లోని ప్రక్రియలు.
అవే జాతీయాలు, నానుడులు, సామెతలు. తెలుగులో పురాణంలో నుంచి పుట్టాయి
మనం బ్రతకడానికి సాంకేతికత ఎంత అవసరమో,

సామెతలు అంతకన్నా ముఖ్యం. లేకపోతే, సంఘజీవి అయిన మనిషికి బ్రతకడం నిజంగానే
చేతకాక మ, ఇదిగో ఇప్పుడు లాగానే నానా అవస్థలూ పడతాడు.
ఉమ్మడి కుటుంబాలు కనుమరుగై పోయాయి. మంచి-చెడు అందఋా అన్నీ చెప్పలేరు.
కనుకనే, మనకు తోడై ఉండే పద్యాలు, సామెతలు - వంటివి పుట్టాయి.
ఇప్పుడు సహస్ర అని మనం సరిగ్గా పలకకపోతే, సఅస్ర అంటూ వచ్చేస్తుంది ఒకోసారి.
లక్ష్మీ సఅస్రం అలా అంటూ ఉంటాం. అంటే "హ" అన్నప్పుడు వచ్చే ధ్వనికి, "అ" అన్నప్పుడు
వచ్చే ధ్వని ఒకే లాగా ఉంటుంది. ఇలా కలిసే వివిధ అచ్చులనూ, హల్లులనూ మనం
"గ్రూప్" చేస్తున్నాం ఆ "గ్రూపు" ఇన్ చేయటమే యతులు.
ఛందస్సు వివిధ రకాల మాత్రల, అక్షర సంఖ్య, గణ విభజన నియమాలతో మనం పలికే
విధానాన్ని నిర్దేశిస్తుంది.

విరామ చిహ్నాలు, సందర్భోచిత సంజ్ఞలూ మనకి తెలుపుతుంది.
అలాగే, మనం ఎలా బ్రతకాలో చెప్పేవి ఈ సామెతలు, నానుడులు.
"ఉల్లి చేసే మేలు తల్లి కూడా చేయదు", ఆరోగ్యాన్ని పంచే విషయాలలో ఇది ఒకటి. ఒక్క
మాటలో చెప్పేశారు.
"అడుసు తొక్క నేల కాలు కడుగనేలా", అని ఎందుకు చెబుతారు? తప్పు చేయవద్దు అని!
ఇవన్నీ ఎక్కడి నుంచి వచ్చాయంటే, మన భాషలో ఉన్న గొప్పతనం. ప్రతి భాషలో నుంచి
వస్తాయి ఇటువంటివి.
అయితే, తెలుగులో కూడా అవి సామెతలు, నానుడులు, జాతీయాలు మాత్రమే కాకుండా,
తెలుగుకు మాత్రమే ప్రత్యేకమైన పద్యాల నుంచి కూడా వచ్చాయి.
వేమన, భాస్కర, సుమతీ మొ|| శతకాలు అవే కదా!





"పురుషులందు పుణ్య పురుషులు వేరయా, గంగి గోవు పాలు గరిటెడైనను చాలు, జ్ఞాన
లక్ష్మీ జాగ్రత్పిపాసనిమ్ము, లక్షాధికారి యైన లవణమన్నమే కానీ మెరుగు బంగారమ్ము
మ్రింగబోడు, భూమీశుల పాలు చేరు భువిలో సుమతీ, నొప్పింపక తానొప్పక తప్పించేకు
తిరుగు వాడు ధన్యుడు", ఒక్క మాటలో సారం అంతా ఇమిడి ఉంది.
చతుష్పాదాలలో ఛందస్సులలో వివరణలు, ఉదాహరణల తో సహా వివరించేశారు మనకి.
ఇలాంటివే, కుమార శతకం, కుమారి శతకం అని కంద పద్యాలు ఉన్నాయి. అవి గనక చేదివితే
ఎంతటి గొప్ప నాయకుల బిడ్డలైనా, రాజకీయ, వ్యాపారస్థుల, వారసులు, బిడ్డలైనా సరే,
వాళ్ళు డ్రగ్స్ తీసుకోరు, భ్రష్టాచారాలు చేయరు, న్యూమరాలజిస్ట్ లు చెప్పే వాటి వెంట
పరిగెత్తడాలు, ఎవరు పడితే వాళ్ళు చెప్పింది చేసేయటాలు ఉండవు. చాక్లెట్స్ కూడా తినరు,
సిగరెట్లు కాల్చరు, మద్యం తాగరు, పర కాంతల వెంట పడరు, దేశంలో ఆడపిల్లలకి అభయమే
ఉంటుంది. సంసారం లోనూ, ఆడపిల్లలు చక్కగా అడ్జస్ట్ అయిపోతారు. కుమారి శతకం చేదివితే.
కుమార శతకం అబ్బాయిలకి, కుమారి శతకం అమ్మాయిలకి. అత్తారింట్లో కష్టాలు వస్తే ఎట్లా
ఉండాలి, మనుషులు మంచివారు కాకపోతే ఎలా దిద్దుకోవాలి, అన్ని చెప్తారు అందులో. అవే
కదా మనకి పద్యాలు!

ఇక పద్యం ఏమిటి అంటే మ, ఏ అక్షరం దగ్గర విరామం తీసుకుని ఎలా పలకాలి, ఏ పద్యాల్లో
ఎంతటి అవసరమైన సన్నివేశం ఉంటుంది, ఇలాంటివన్నీ మనం చేదువుతూ ఉంటే తెలుస్తుంది.
అప్పుడు భాష కానీ, మాట్లాడటం కానీ వ్యర్థమై పోదు. మాట వెండి, మౌనం బంగారం అని
కూడా అన్నారు. అంటే, వెండి తక్కువ ఏం కాదు కదా.

ఆ వెండి మన పలుకులే కదా! దాని నించే కదా, మనం దేవుణ్ణి కీర్తిస్తాము, స్తుతిస్తాము.
భక్షణ అంటే తినేసేయమని. రక్షణ అంటే నన్ను కాపాడమని. శరణం అంటే రక్షించమని శరం
అంటే బాణమని. అదీ పద సౌందర్యం అంటే.
అందుకే సరిగ్గా చెప్పాలి అంటారు. అలా చెప్పే కదా భగీరథుడు గంగని భూమ్మీదకి
తీసుకురాగలిగాడు.

తిరుపతి వేంకట కవులు ఎంత చక్కగా నవ్వుతూ, మనం ఛతురోక్తులాడుకునే విధంగా పద్యాలు
చెప్పారు!

"బావా ఎప్పుడు వచ్చితివీవు,. అయిననూ పోయి రావలె హస్తినకు", ఇలాంటివన్నీ మనం
బ్రతికే రీతుల్ని చేయకూడని విషయాలను చెప్తున్నాయి కదా.
అందుకే భాషా సౌందర్యాన్ని ఆస్వాదిద్దాం. బ్రతుకు నేర్పే విధానాన్ని ఆస్వాదిద్దాం.

దుర్గామధురి

## స్త్రీ శక్తి



ఔదార్యానికి మారుపేరు స్త్రీ
ఔన్నత్యంలో మేరు శిఖరం స్త్రీ
అవమానిస్తే అంతు చూసేవరకు
నిద్రపోని రౌద్రమూర్తి స్త్రీ
కోపం వస్తే కలకత్తా కాళిక స్త్రీ
దయాగుణంలో ధరిత్రి కి సమానం స్త్రీ
పని సాధించడంలో పద్దెనిమిది చేతుల పరాశక్తి స్త్రీ
ఆమె ఒక అమ్మ
ఆమె ఒక చెల్లి
ఆమె ఒక భార్య
ఆమె ఒక బిడ్డ
ఆమె ఒక అధికారిణి
అన్నీ ఆమే
అన్నింటా ఆమే
ఆమె లేనిది సృష్టే లేదు
ఈ జగమే లేదు.
ఆమెకు తిరుగులేదు
ఆమె సాధించ లేనిది
ఏదీ లేదు.
సౌమ్యురాలు కదా అని
సాధించకండి,
సౌమ్య గుణం ఆమె ఎంపిక
స్త్రీ శక్తికి అది ఒక గొప్ప ప్రతీక
ఒక పురుషుడికి విద్య నేర్పితే ఒక పురం బాగుపడవచ్చు
అదే ఒక స్త్రీకి విద్యనేర్పితే
కొన్ని తరాలు బాగుపడతాయి.
ఆమె అశక్తురాలు కాదు
సర్వ శక్తిమంతురాలు.



రచన : సుబ్బు శివకుమార్ చిల్లర
హైదరాబాద్
Mobile: 9440131294












**MANOJ CHINTHIREDDY**
Realtor®|Real Estate Advisor

www.mcrealtor.com

**BUILDING REAL ESTATE PORTFOLIOS FOR CLIENTS**

- RESIDENTIAL
- COMMERCIAL
- LAND
- FORECLOSURES

Full-Service | Buyer Bonus | 1% Listing Fees

team@mcrealtor.com



Zillow PREMIER AGENT

**FREE CONSULATION CALL (425) 666-8998**

**Swagath**
INTERNATIONAL FOODS

**NAMASTHE**
INDIAN RESTAURANT

Bothell and Bellevue locations

425-333-3334

DINE-IN | TAKE AWAY | CATERING | PARTY HALL

www.namasthe.us